

9వ పేజీలో...

## బలరామ అవతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 21, డిసెంబర్ 2023 | 16 పేజీలు



2 లో..

## ఓటమిని హుందాగా.. స్వీకరిద్దాం

బాధ్యత నాదే.. ఎవరినీ తప్పుపట్టను

అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన నిలబడదాం

కాంగ్రెస్ ఐదేళ్లకు మించి అధికారంలో ఉండదు

మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

ఓటమిని హుందాగా స్వీకరిద్దామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటమి నేపథ్యంలో ఎవరినీ తప్పుపట్టనని, వచ్చిన ఫలితాలకు సంబంధించి బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. అధికారం లేకపోయినా ప్రజల పక్షాన నిలబడదాం అని తెలిపారు. కాంగ్రెస్ ఐదేళ్లకు మించి అధికారంలో ఉండదని జోస్యం చెప్పారు.





## కరోనా కలకలం

ఖమ్మం, ప్రభాతవార్త

రాష్ట్రంలో కరోనా కలకలం రేపుతుంది. గత రెండేళ్లుగా కరోనా వైరస్‌ను ప్రజలు మర్చిపోయి ప్రశాంతమైన జీవనం గడుపుతున్నారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో తిరిగి కరోనా కలకలం ఏర్పడడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా రాష్ట్రంలో తొమ్మిది కరోనా కేసులు నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సబ్‌వేరియంట్ గుర్తింపుకు జాగ్రత్తలు తీసుకోవాలని వేరియ ంట్ ప్రబలకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడంతో

అప్రమత్తమైన వైద్యాధికారులు

రోజు రోజుకూ పెరుగుతున్న కేసులు

కోవిడ్ వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ విపి గౌతమ్

2లో..



## పోలీసులకు చిక్కిన.. మోసగాళ్లు

రూ.2 కోట్లు ఎరగా చూయించి రూ.40 లక్షలు తస్కరణ

రూ.30 లక్షల నగదు, తెల్ల కాగితాలు స్వాధీనం

పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బయటపడ్డ వాస్తవాలు

వివరాలు వెల్లడించిన డీఎస్పీ రెహమాన్

పది రోజుల ముందుగానే ప్రచురించిన 'వార్త'

2 లో..

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 20 – ప్రభాతవార్త:

"ఎలాగైనా సరే డబ్బులు సంపాదించాలి... వచ్చిన డబ్బులతో జల్సాలు చేయొచ్చు... ఫుల్‌గా తాగవచ్చు... నచ్చిన తిండిని తినవచ్చు అనుకొని వ్యసనాలకు బానిసలైన వారు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు... " ఎందుకంటే ఎలాంటి కష్టం చేయకుండానే అప్పనంగా చేతినిండా డబ్బులు వస్తే ఎవరు మాత్రం కాదంటారు... అది కూడా వందలు కాదు వేలు కాదు... లక్షలు, కోట్లలో ఉంటే ఎవరికైనా సరే డబ్బుపై మరింత ఆశపుడుతుంది... తామేదో గుప్త నిధులు సేకరిస్తున్నామంటూ ప్రజల నుంచి మాయమాటలు చెప్పి డబ్బులు సంపాదించుకుంటున్న ఓ ముఠా గుట్టు రట్టు అయింది. ఎట్టకేలకు వారిని పోలీసులు పట్టుకున్నారు,. గొర్రెల వ్యాపారులను బురిడీ కొట్టించి వారి వద్ద నుంచి రూ.40 లక్షలు లాక్కున్న ఘటనలో అసలు నింధితులు ఎవరో తెలిసిపోయింది. కేవలం పది రోజుల వ్యవధిలోనే లక్ష్మీదేవిపల్లి పోలీసులు ఈ కేసును ఛేదించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ పెద్దన్న కుమార్‌తో కలిసి డీఎస్పీ రెహమాన్ వివరాలు వెల్లడించారు.



16వ పేజీలో...

## పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా సిద్ధం

అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశాలు



2 లో..

## సుక్మా జిల్లాలో ఎదురుకాల్పులు

చర్ల, ప్రభాతవార్త : చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో నాగారం పొలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టులకు భద్రతా బలగాల మద్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.మావోయిస్టులే లక్షంగా చేసుకొని కూబింగ్ చేపట్టిన భద్రతా బలగాలను కొత్తపల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మద్య కాల్పులు జరిగాయి.భద్రతా బలగాలపై కాల్పులు జరుపుతూ అక్కడ నుండి మావోలు తప్పించుకొని వెల్లిపొయారు.



8వ పేజీలో...

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాల కరపత్రం విడుదల చేసిన కలెక్టర్

# కరోనా కలకలం

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాద్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో కూడా కేసులు నమోదవుతుండడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మరింత అప్రమత్తమైంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా ముందస్తు చర్యలు చేపట్టారు. 2019 డిసెంబర్‌లో మొదటిసారిగా చైనాలో గుర్తించారు. 2020 జనవరిలో భారతదేశానికి వ్యాపించడంతో వివిధ రాష్ట్రాల్లో భారీగా కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. వేలాది మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు చికిత్సలు చేయించుకుని ప్రాణహాని నుండి బయటపడ్డారు. సుమారు సంవత్సరన్నర కాలం పాటు కరోనా మహమ్మారితో జనం ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ప్రాణ నష్టం సంభవించడంతో పాటు కొందరు ఆర్థికంగా నష్టపోయారు. ఆ తరువాత కరోనా తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకున్నారు. కరోనా వైరస్ డెల్టా, ఒమిక్రాన్ వేరియెంట్‌లుగా రూపాంతరం చెంది ప్రజలను సోకడంతో నియంత్రించేందుకు ప్రభుత్వం, వైద్యశాఖ అధికారులు ఎంతో కృషి చేశారు. కోవాక్జిన్, కోవిషీల్డ్ వ్యాక్సిన్‌లను మూడు విడతలుగా పంపిణీ చేశారు. మొదటి, రెండవ విడతతో పాటు బూస్టర్ డోస్ పంపిణీ చేసి కరోనా సబ్‌వేరియంట్‌లను నియంత్రించారు. ప్రస్తుతం జెఎన్1 సబ్ వేరియెంట్ అని అధికారులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా కరోనా ఒమి క్రాన్ వేరియెంట్‌కు చెందిన జెఎన్1 సబ్ వేరియెంట్ వ్యాప్తి చెందడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రాష్ట్ర వైద్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు నియంత్రణ చర్యలు చేపట్టారు. అన్ని ఆసుపత్రులను సిద్ధంగా ఉంచి కరోనా వేరియెంట్‌ను ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వేరియెంట్‌ను కట్టడి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించనున్నారు. మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు సిద్ధంగా ఉంచాలని ప్రభుత్వం ఆదేశించింది. సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ వేరియెంట్‌కు అంతగా భయపడాల్సిన అవసరం లేదని అధికారులు అంటున్నారు. పలు దేశాల్లో కేసులు పెరుగుతుండడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేస్తుంది. కరోనా పరీక్షలు చేస్తున్నారు. ఆసుపత్రుల్లో అవసరమైన కిట్‌లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం నుండి టెస్టులు చేస్తున్నారు. జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు చేయాలని వైద్యశాఖ అధికారులు నిర్ణయించారు. ఇళ్లలోనే ఐసోలేషన్‌లో ఉంచి జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. మాస్కులు ధరించాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నారు. తగిన జాగ్రత్తలు అవసరమని సూచిస్తున్నారు. ఈ వేరియెంట్ సోకితే గొంతు, తలనొప్పి, ముక్కు కారడం, జ్వరం వంటి లక్షణాలు ఉంటాయని, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుందని వైద్యశాఖ అధికారులు అంటున్నారు. రోజు రోజుకు కేసులు పెరగకుండా వైద్యశాఖ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం అవుతున్నారు. వేరియెంట్ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి పరీక్షలు చేస్తూ తీసుకోవాల్సిన జా గ్రత్తలను వివరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో కరోనా కలకలం ప్రజలను భయాందోళనకు గురి చేస్తుంది. రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతుంది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు కూడా పడిపోతున్నాయి. దీంతో ఎంతో మంది జలుబు, దగ్గు, జ్వరం బారిన పడుతున్నారు. వచ్చే ఫిబ్రవరి వరకు చలి తీవ్రత ఉండనున్నందున ప్రజలు ఇబ్బందులు పడక తప్పదు. ఈ క్రమంలో తగిన జాగ్రత్తలు పాటిస్తే తప్ప జలుబు, దగ్గు, జ్వరాల బారిన పడకుండా ఉండవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం కరోనా వేరియెంట్ ప్రబలకుండా వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.

**కోవిడ్ వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్**

కోవిడ్ వ్యాప్తిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వివి గౌతమ్ సూచించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం వైద్య ఆరోగ్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో కోవిడ్ వ్యాప్తి చెందకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో మే నుంచి కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదు కాలేదని అన్నారు.

# పోలీసులకు చిక్కిన మోసగాళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఏ1 నిందితుడిగా ఉన్న మానికల కృష్ణ ఆధ్వర్యంలో ఒక గ్యాంగ్ ఏర్పడి గత కొంత కాలం నుంచి గుప్త నిధులకు సంబంధించిన విషయంలో ప్రజలను మోసం చేస్తూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుంటారు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన గొర్రెల వ్యాపారి బోయిన బుచ్చయ్య, వేల్పుల కిరణ్, కనకటి లింగయ్యలను ఎంపిక చేసుకొని తమ వద్ద గొర్రెలు ఉన్నాయని, వారిని నమ్మించి పాల్వంచకు పిలిపించి వారిని సాటివారిగూడెం వద్ద ముర్రేడువాగు అడవిలోకి తీసుకొని మా దగ్గర గొర్రెలు లేవని, గుప్త నిధులకు సంబంధించి రూ.2 కోట్లు ఉన్నాయని, రూ.30 లక్షలు ఇచ్చి ఈ గుప్త నిధులకు సంబంధించి రూ.2 కోట్లు తీసుకొని వెళ్లమని చెప్పి ఆ గొర్రెల వ్యాపారులకు అందులో నుంచే రూ.50 వేలు ఇచ్చి వారిని నమ్మించారు. వారు నమ్మి ఈ నెల 9వ తేదీన రూ.40 లక్షలు తీసుకొని ముద్దాయిలు తమ వదనద ఉన్న తెల్లకాగితాలు కట్టలను తెల్ల సూపర్ బస్తాలలో ప్యాక్ చేసి వ్యాపారులకు ఇచ్చి వారి వద్ద నుంచి రూ.40 లక్షలు తీసుకొని పారిపోయారు. తర్వాత అందరూ పంచుకోగా ప్రధాన నిందితుడైన మానికల కృష్ణ ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకొని మిగతా డబ్బులను అందరికీ పంచేవాడు. ఈ నేపధ్యంలో తాము మోసపోయామని గుర్తించిన వ్యాపారులు లక్ష్మీదేవిపల్లి పోలీసులను ఆశ్రయించిఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ నేపధ్యంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో అనుమానాస్పదంగా వస్తూ పోలీసులను చూసి తప్పించుకోబోగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.30,46,000 నగదుతో పాటు కారును సీజ్ చేశారు. ఏ1 ముద్దాయి అయిన మానికల కృష్ణపై 2011 కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలో రూ.20 వేలు, 2013లో వీఎం బంజర పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.5 లక్షలు, 2013లో దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.50 లక్షలు, 2016లో తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.3 లక్షలు, 2017లో కూసుమంచి పోలీస్ స్టేషన్ పరిధిలో చీటింగ్ కేసు నమోదైందని, ఈ కేసుల్లో అతన్ని జైలుకు కూడా పంపించారన్నారు. ఈ విషయాన్ని 'వార్త' దినపత్రిక ఈ నెల 12వ తేదీన ముందే ప్రచురితం చేసింది.

**- పట్టుబడిన వారిలో...**

బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజరకు చెందిన మానికల కృష్ణ, అదే మండలం నకిరిపేటకు చెందిన ధరంసోత్ శ్రీను, పాల్వంచ మండలం శ్రీనివాసకాలనీకి చెందిన గూడవల్లి ప్రశాంత్, బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజరకు చెందిన రవి, నకిరిపేటకు చెందిన తేజావత్ శివ, అదే గ్రామానికి చెందిన బానోత్ నరేష్‌లు ఉన్నారు.

**- పరారీలో ఉన్న వారు...**

మోరంపల్లిబంజరకు చెందిన నేల్లుల వెంకన్న, ములకలపల్లి మండలం పూసుగూడెంకు చెందిన లక్ష్మణ్, అదే గ్రామానికి చెందిన భూక్యా నాగ, పూసుగూడెంకు చెందిన తేజావత్ రాము, నకిరిపేటకు చెందిన ధరావత్ రవిలు ఉన్నారు..

# ఓటమిని హుందాగా స్వీకరిద్దాం

(మొదటి పేజీ తరువాయి..)



మమత ఆసుపత్రి క్యాంపస్‌లోని పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో బుధవారం ఖమ్మం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంఏర్పాటు చేశారు. ఈ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ఫలితాల తర్వాత మీ అందరితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, గెలుపు ఓటములు అనేవి పక్కన తలుపు లాంటిదని, ఎప్పుడు ఏ తలుపు మూసుకుంటుందో, ఏ తలుపు తెరుచుకుంటుందో ప్రజల నిర్ణయం అని అన్నారు. ప్రజల ఇచ్చిన తీర్పును హుందాగా స్వీకరించి, గౌరవించాలని, ఓటమికి గల కారణాలను సరిచూసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో ఇది సర్వసాధారణం అని అన్నారు. ఏ డివిజన్‌లో చూసిన మనం చేసిన పని మనకు వచ్చిన ఓట్లు చాలా మైనస్ ఉందని, ప్రజల యొక్క ఆలోచనల నుంచి ఒక వేవ్ క్రియేట్ చేయబడిందని, ఇంత వేవ్‌లో కూడా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఒక సీటు కూడా రాలేదని అన్నారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ మహబూబ్‌నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ ఎక్కువ స్థానాలు గెలిచిందని, నాలుగు జిల్లాల్లో ప్రజలు డిఫ్రంట్‌గా ఆలోచించారని, అనేక జిల్లాల్లో కాంగ్రెస్ ఊహించని విధంగా ఫలితాలు వచ్చాయని, ప్రజలు మార్పు రావాలని కోరుకున్నారని, కాబట్టి ఈ ఫలితాలు వచ్చాయి అనిపిస్తుందని అన్నారు. ఒక్కొక్కసారి ప్రజల తీర్పు కూడా విరుద్ధంగా ఉంటుందన్నారు. కేసీఆర్ గులాబీ జెండా ఎత్తి, పార్టీ పెట్టిన రోజు అధికారమే పరమావధిగా పార్టీని స్థాపించలేదని, బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిందని, తెలంగాణ సాధన కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. 2014 తర్వాత పార్టీని వేరే పార్టీలో కలపాలని ఆలోచనలు జరిగాయని, వచ్చిన తెలంగాణను అడ్డుకునే కుట్రలను చూసామని, సరిగా పరిపాలించుకోలేమని అనే మాటలు విన్నామని, అస్థిరత నుండి సుస్థిరత సాధ్యమైందని అన్నారు. ఒక్కరు ఇద్దరు చేసిన తప్పు, పొరపాటు వల్ల ఓటమి రాదని, ఏది ఏమైనా పార్టీ ముఖ్యమని, ఈ పార్టీ అందరిది, ఇది మన సొంత పార్టీ అని, ప్రజల పక్షాన పోరాడటానికి కొన్ని రోజులు వెయిట్ చేయాల్సి ఉంటుందన్నారు. మహాలక్ష్మి పథకంలో అన్ని బస్సులు ఫ్రీ అన్నారని, ఇప్పుడు అన్ని బస్సుల్లో సదుపాయం కల్పించడం లేదని, కేవలం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్‌లో మాత్రమే ఇస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి తొమ్మిదో తారీఖు అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేస్తానని, ఇప్పుడే బ్యాంక్‌లకు వెళ్లి రుణాలు తెచ్చుకోండి అని చెప్పారని, ఇప్పుడు కోర్రీలు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచాల్సిన రోజుల్లో శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నారని, హామీలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల మీద అబాండాలు వేయటానికి శ్వేత పత్రాలు విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, హామీలు, గ్యారంటీలు ఇచ్చేటప్పుడు పరిస్థితులు ఏమిటో తెలుసుకోవాలని, ఇచ్చిన హామీలకు శ్వేత పత్రాలు అడ్డుకాకూడదని, హామీలకు ఆశపడి ప్రజలు ఓట్లు వేశారని, మీ హామీలకు రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ వర్తించకూడదు ఇప్పుడు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అనేక డిక్లరేషన్లు చేశారని, జాతీయ పార్టీ నిలబెట్టుకుంటుందా లేదా అనేది వేచి చూడాలన్నారు. కొన్ని పర్సనల్ ఏజెండాల కారణంగా ఓడిపోయామని, ప్రజల తీర్పును హుందాగా స్వీకరిస్తున్నానని, ఎవరిని తప్పు పట్టను అని, ఓటమి బాధ్యత నేనే వహిస్తా అని తెలిపారు. ఈ ఓటమిని నేను స్వీకరిస్తున్నాని, నేను చేసిన అభివృద్ధి ప్రజల్లో ఉందని, ప్రజలకు అన్ని తెలుసని అన్నారు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే సరిపోదని, మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి తప్పు జరిగితే చర్యలు తీసుకోవచ్చని అన్నారు. 24 ఏళ్ల బీఆర్ఎస్ పార్టీ ప్రస్థానంలో ఇటువంటి ఒడుదుడుకులు సహజం అని, అధికారంలో ఉన్న, లేకున్న ప్రజల పక్షనే పని చేశామని, ఇక ముందు పనిచేస్తామని తెలిపారు. రానున్న అన్ని ఎన్నికలకు అందరం సిద్ధంగా ఉండాలని, ఓటమిని హుందాగా స్వీకరించి కొంతకాలం వేచి ఉండాలన్నారు. అధికారంలో ఉన్నవాళ్లు అవి చేస్తాం, ఇవి చూస్తాం అని అంటున్నారని, వాళ్లు చేసేది కూడా ఏమీ లేదని, ఇటువంటివి ఎన్నో చూశామన్నారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాల్లో ప్రతి నియోజకవర్గంలో పర్యటించి పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తా అని అన్నారు. ఖమ్మంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అక్కడ నాయకులతో కలిసి పర్యటించి ప్రజల పక్షాన నిలవాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో ముందుకెళ్దాం అని, ప్రజల పక్షాన పోరాడటానికి మన దగ్గర అభివృద్ధి ఆయుధ సామాగ్రి చాలా ఉందని, ఓటమిని సవాల్‌గా తీసుకొని, ప్రజల పక్షాన రెట్టించిన ఉత్సాహంతో పని చేసి పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, జడ్పీటీసీ ప్రియాంక, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, కేఎంసీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్‌లు, బీఆర్ఎస్ పార్టీ నగర కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

# కన్నుల పండువగా మహా పడిపూజ

**నకిరేకల్,డిసెంబర్ 20, ప్రభాతవార్త**



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో పన్నాలగూడెం పెద్ద చెరువు పక్కన శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నకిరేకల్లు వాసి నాగేశ్వరరావు మాధవి దంపతులు అయ్యప్ప గుడిలో మహా పడిపూజ బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం సుబ్రహ్మణ్య స్వామి పూజ అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నైవేద్యం మహాహారతి అనంతరం పడి ముట్టించుట చేశారు అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గురుస్వామి, గజ్జల శ్రీనివాస్ గానామృతంతో స్వాములు ఆనందోత్సవాలలో భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ రఘునందన్ రెడ్డి స్వామి, నారి రామచంద్రస్వామి, ఆరాల వెంకన్న స్వామి, శేషరాజుపల్లి వీరస్వామి, సంజీవరెడ్డి స్వామి గోపిశెట్టి గిరి స్వామి, రామకృష్ణారెడ్డి స్వామి, దయాకర్ స్వామి, కదిరి రమేష్, జగదీశ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సుక్మా జిల్లాలో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించగా మావోయిస్టులకు సంబంధించిన కిట్ బ్యాగ్ లు పేలుడు పదార్థాలు ఇతర వస్తువులు లభ్యమైయ్యాయి. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇరువర్గాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని సమాచారం.

## పాము కాటుకు రైతు మృతి

**సత్తుపల్లి, డిసెంబర్ 20, (ప్రభాతవార్త):**



వంట పొలంలో పని చేసుకుంటున్న రైతును పాము కాటు వేయడంతో గత వారం రోజుల నుండి ఖమ్మం హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. వివరాల ప్రకారం .... సత్తుపల్లి మండలం, గంగారం గ్రామానికి చెందిన పఠాన్ నాగుల మీర (45) అనే నిరుపేద రైతు తనకున్న అరకెరం భూమిలో చెరుకు పంట సాగు చేస్తున్నాడు. ఈనెల 13న పొలంలోని చెరుకు చెత్తను తగలబెట్టేందుకు వెళ్లగా రక్త పెంజెరి రైతును కాటేసింది. వెంటనే కుటుంబ సభ్యులు గ్రామంలో ప్రాథమిక ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సత్తుపల్లి ప్రాంతీయ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో డా. సూచనల మేరకు నాగులమీరను ఖమ్మం తరలించారు. గత వారం రోజుల నుండి ఖమ్మంలో చికిత్స పొందుతూ నాగులమీర బుధవారం మృతి చెందాడు . నాగులమీరకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటి యజమాని అకాల మృతి చెందడంతో ఆకుటుంబ జీవన పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారింది. మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## వ్యవసాయ బావిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం


**కామేపల్లి, డిసెంబర్ 20 (ప్రభాతవార్త):**



వ్యవసాయ బావిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయిన సంఘటన కామేపల్లి మండలంలో బుధవారం వెలుగు చూసింది. అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని బుగ్గవాగు సమీపంలోని బర్లగూడెం రైతుకు చెందిన వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మృతదేహాంను స్థానికులు గుర్తించారు. ఈ సమాచారాన్ని పోలీసులకు తెలియజేయడంతో సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, స్థానిక ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్‌లు సంఘటన స్థలాన్ని సందర్శించారు. అట్టి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గుర్తుతెలియని మృతదేహం లభ్యం కావడంతో అందుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరించే పనిలో నిమగ్నమైయ్యారు.

## హెడ్‌కానిస్టేబుల్ ఇంట్లో దొంగతనం

### రూ.12 లక్షల విలువైన బంగారం, నగదు చోరీ



**సత్తుపల్లి, డిసెంబర్ 20, (ప్రభాతవార్త):**

ఓ వివాహ వేడుకకు వెళ్లిన కానిస్టేబుల్ ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటన సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. సత్తుపల్లి సీఐ జె. మోహన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గంగారం 15వ బెటాలియన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కొమరం లక్ష్మణరావు బేతుపల్లి గ్రామంలో నివాసముంటున్నారు. మంగళవారం రాత్రి సత్తుపల్లి పట్టణంలో జరుగుతున్న ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి ఇంటికి చేరుకోగా, ఇంట్లో వంట కిటికీలో నుండి గుర్తు తెలియని లోనికి చొరబడి 16 కాసుల బంగారం, రూ. 25 వేల నగదు అపహరించుకెళ్లారని తెలిపారు. బీరువాలో ఉన్నటువంటి ఇట్టి బంగారం 210 గ్రాములు, రూ. 25 వేల నగదును దోచుకెళ్లారని మొత్తం రూ. 12 లక్షలు చోరీకి గురైందని హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్‌బాబు తెలిపారు.

## వృద్ధురాలు అనుమానాస్పద మృతి

**కరకగూడెం,(ప్రభాతవార్త):**



రాళ్లవాగువద్ద వృద్ధురాలు అనుమానాస్పద స్థితి మృతి చెందిన సంఘటన కరకగూడెం మండలంలో కలకలం రేపింది. ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు కరకగూడెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన బంటు గోపమ్మ(60) గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించి నట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు సారమ్మ పెద్ద కూతురు బయ్యారం గ్రామంలో ఉంటుంది. మండలంలోని అనంతారం గ్రామంలో ఉన్న చిన్న కూతురైన రమణ వద్దకు రెండు రోజులక్రితం వచ్చిబయ్యారం వెళతానని చెప్పి వెళ్లిన వృద్ధురాలు ఇలా శవమై కనిపించిందని రమణ కన్నీరుమున్నీరైంది..

## ఆత్మహత్యకు పాల్పడిన మతిస్థిమితం లేని వ్యక్తి

**కామేపల్లి, డిసెంబర్ 20 (ప్రభాతవార్త):**



ఆరోగ్యం సరిగా లేక మతిస్థిమితంతో బాధపడుతున్న ఓ వ్యక్తి తన నివాసగృహంలోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.... బొమ్మగాని సాంబయ్య (54) కూలీ పనులు చేస్తున్న క్రమంలో ఇటీవల కిందపడి గాయపడ్డాడు. దీంతో గత కొంత కాలంగా ఆరోగ్యం సరిగా లేక మతిస్థిమితం లేక బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతిని భార్య చంద్రమ్మ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కాగా మృతునికి ముగ్గురు కుమార్తెలు కలరు. కుటుంబ యజమాని మృతితో భార్య, కుమార్తెలు బోరున విలపించారు.

## ఆటో ట్రాలీని ఢీకొన్న మోటార్ సైకిల్

**కామేపల్లి, డిసెంబర్ 20 (ప్రభాతవార్త):**



ఆగి ఉన్న ఆటో ట్రాలీని మోటార్ సైకిల్ ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం బైపాస్ రోడ్డు వద్ద బుధవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఆగి ఉన్న ఆటో ట్రాలీని మోటార్ సైకిల్ వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న అబ్బాస్‌పురం గ్రామానికి చెందిన శ్రీకాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతనిని చికిత్స నిమిత్తం స్థానికులు 108లో ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

## మహిళా బ్యాంక్ లీగర్ అడ్వైజర్‌గా పెండెం శివానంద్ నియామకం

**నర్సంపేట, డిసెంబర్ 20, (ప్రభాతవార్త**

నర్సంపేట పాకాల మహిళా బ్యాంక్ లీగల్ అడ్వైజర్‌గా పెండెం శివానంద్‌ను నియమిస్తున్నట్లు పాఖాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా శివానంద్ మాట్లాడుతూ మహిళా బ్యాంక్ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. న్యాయ సేవ సదస్సులతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. తన నియామకానికి సహకరించిన పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇమ్మడి పద్మ, గొర్రె రాధ, గొడిశాల వనజ, గండు శ్రీదేవి, మాణిక్యం, పాఖాల రంజిత్, కీసరి విజయ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## లక్ష్మీ వీర రాఘవులు మృతిపట్ల సంతాపం



**కల్లూరు, డిసెంబర్ 20, (ప్రభాతవార్త**

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామానికి చెందిన బండెల లక్ష్మీ వీర రాఘవులు (85) బుధవారం సాయంత్రం మృతిచెందారు. లక్ష్మీ వీర రాఘవులుకి కుమార్తె కాకిత సత్యవతి, అల్లుడు కాకిత రామారావు, కుమారుడు బండెల సూరిబాబు (లేటు), కోడలు మల్లీశ్వరి, కుమారుడు బండెల సత్యం మాణిక్యాలరావు ఉన్నారు. లక్ష్మీ రాఘవులు మృతి వార్త తెలుసుకున్న పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, గ్రామస్థులు ఆమె పార్ధీవదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో బండెల రాధాకృష్ణమూర్తి, కాకిత శ్రీనివాసరావు, కాకిత నారాయణరావు, కాకిత లక్ష్మణరావు, పెద్దబోయిన సాయి, బోబోలు అప్పారావు, కిష్టంశెట్టి నరసింహారావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, భాస్కర సత్య, ఝాన్సీ తదితరులున్నారు.



నేత్రదానం.... మృతిచెందిన బండెల లక్ష్మీ వీర రాఘవులు నేత్రాలను ఖమ్మం నేత్ర నిధి ద్వారా సేకరించారు. నేత్ర దానానికి సహకరించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాగేశ్వరరావు మృతికి పలువురు నివాళులు



**కల్లూరు, డిసెంబర్ 20, (ప్రభాతవార్త**

మండల పరిధిలోని హనుమతండా గ్రామపంచాయితీలోని లక్ష్మా తండా వార్డు మెంబర్ కుఞసోత్ రవికుమార్ తండ్రి నాగేశ్వరరావు గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చరవాణి ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపారు. అధైర్యపడవద్దు, అండగా ఉంటామని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, పసుపులేటి శ్రీను, బి. ప్రభాకర్, తురాబలి, నగేష్, శ్రీను, సర్పంచ్ దారావత్ మోహన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ హనుమంతరావు, దారావత్ రవికుమార్, బానోత్ రాంబాబు, బానోత్ లాల్ సింగ్, బానోత్ లచ్చు, బానోత్ రమేష్ తదితరులున్నారు.






# శ్రీరామావతారంలో పర్ణశాల రామయ్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రస్వామి వారు బుధవారం బలరామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా శ్రీస్వామి వారికి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపంలో ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు





బలరామావతార విశిష్టతను వివరించారు. శ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో జన్మించి "కృషితో నాస్తి దుర్భిక్షం అన్న దానికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణుడికి అన్నగా నిలిచి, ఆయనకు ధర్మస్థాపనలో సహకరించిన అవతారం శ్రీ బలరామావతారం. సంకర్షణునిగా పిలువవడే బలరాముడు ప్రబలంబాసురుడనే రాక్షసుని సంహరించాడు. ఈ అవతారాన్ని దర్శించిన వారికి మాందిగుళికా గ్రహాల బాధలు తొలగిపోతాయని భక్తులకు వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన ఈ.కాశీవిశ్వనాథ్ ఆధ్వర్యంలో శ్రీరామ సుగ్రీవ మైత్రి - హరికథ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం 4.30 నిమిషాలకు శ్రీస్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు, ఆలయ ఏఈవో శ్రవణ్‌కుమార్, అనిల్, రామారావు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్జ్ ప్రసాద్, రాము, శివ, శేషం కిరణ్‌కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు శ్రీస్వామి వారు నిజరూపమైన శ్రీరామావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## భద్రాద్రి దేవస్థాన ప్రధాన అర్చకులుగా నలుగురికి పదోన్నతి

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు అర్చకులను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ప్రధాన అర్చకులుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులను అందజేశారు. కే.విష్ణువర్ధనాచార్యులు, పీ.రాఘవభద్రాచార్యులు, కే.కిరణ్‌కుమార్, ఎస్.కిరణ్‌కుమారాచార్యులకు పదోన్నతి వరించగా .. వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా సోమవారం జరిగిన శ్రీరామ (నిజరూపాలంకరణ) ఊరేగింపు ప్రారంభ శుభముహూర్తన ఈ ఉత్తర్వుల పత్రాలను అర్చకులకు ఈవో అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అర్చకస్వాములు హర్షం వ్యక్తం చేశారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**-కేసు నమోదు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టరును బుధవారం ఉదయం పట్టుకున్నట్లు బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. అక్రమ ఇసుక తరలిస్తున్న సమాచారం అందుకున్న ఎస్ఐ రాజ్ కుమార్ తన సిబ్బందితో దాడి చేసి ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వైభవోపేతంగా అయ్యప్ప పడిపూజ

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో స్వామి మాల ధరించిన స్వాములందరూ కలిసి బుధవారం స్థానిక హై స్కూల్ సెంటర్ నందు మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవపేతంగా నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు హాజరయ్యారు.

## దివ్యాంగులకు బస్ పాసులు జారీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని దివ్యాంగులకు బుధవారం ఉచిత బస్సు పాస్‌లను జారీ చేశారు. దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్టీసీ సిబ్బందితో పాటు దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసులక్ష్మి చేతులమీదుగా 55 మంది దివ్యాంగులకు ఉచిత బస్ పాసులను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.ముత్యాలరావు, భద్రాచలం ఆర్టీసీ డీపో ఎస్ఎం అల్లం నాగేశ్వరరావు, పలువురు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# టీబీ వ్యాధి నిర్ధారణ పరికరాలను తరలించవద్దు

**-ఐఆర్‌సీఎస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు**

**భద్రాచలం, ప్రభాతవార్త ::**
భద్రాచలం డివిజన్‌లో పేద వెనుకబడిన గిరిజన ప్రాంతం. ఈ ప్రాంతంలో క్షయవ్యాధి ఎక్కువగా ఉందని గుర్తించి 1992లో ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్షయ వ్యాధిని నియంత్రించేందుకు, చికిత్స అందించేందుకు అదనపు జిల్లా క్షయ వ్యాధి కేంద్రాన్ని భద్రాచలంలో ఏర్పాటు చేసింది. 2020లో క్షయ వ్యాధి నిర్ధారణ సౌకర్యాన్ని మెరుగు పరచడానికి తెలంగాణ ప్రభుత్వం రూ.60లక్షలతో ట్రూనాట్ యంత్రం, సీబీ నాట్ యంత్రాలను ఈ కేంద్రానికి అందించింది. ఈ పరికరాల వలన 2 గంటల్లో క్షయ వ్యాధిని నిర్ధారించవచ్చునని, 2023లో 5,685 మంది రోగుల కళ్లె నమూనాలను పరీక్షించగా 610 మందికి క్షయ వ్యాధి ఉందని నిర్ధారించి చికిత్స అందిస్తున్నారని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ప్రభుత్వం సెప్టెంబర్ 2023లో వ్యాధి నిర్ధారణ యంత్రాలను భద్రాచలం నుండి కొత్తగూడెంకు మార్చాలని ప్రతిపాదించిందని, దీని వలన పేద, గిరిజన ప్రజలకు టీబీ నిర్ధారణ సేవలు ఆలస్యం అయ్యే అవకాశం ఉందని, కావున ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యశాఖ అధికారులు ఈ ప్రతిపాదనను పునఃపరిశీలించాలని రెడ్‌క్రాస్ సభ్యులు కోరారు. టీ.బీ వ్యాధి నివారణ, చికిత్స కొరకు దగ్గరలో సేవలు అందించేందుకు ఈ పరికరాలను భద్రాచలం నుండి తరలించకుండా చూడాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు, ఈసీ కమిటీ మెంబర్ వై.సూర్యనారాయణ, ట్రెజరర్ జీ.రాజారెడ్డి, సెక్రటరి డా.భానుప్రసాద్‌లు కోరారు.

## తూరుబాక గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం

**-ముగ్గురు యువకులకు తీవ్రగాయాలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెంమండల పరిధిలోని తూరుబాక గ్రామం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న దుమ్ముగూడెం మండలానికి చెందిన ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి .. దుమ్ముగూడెం మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కల్లూరి మహేష్, కారం శ్రీను మహాదేవపురం గ్రామానికి చెందిన సోందె రాజు అనే ముగ్గురు యువకులు ద్విచక్రవాహనం రిపేరు నిమిత్తం భద్రాచలం వెళ్లారు. తిరిగి భద్రాచలం నుండి దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం వైపు వస్తుండగా తూరుబాక గ్రామం వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడ్డారు. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుల్లో సోందె రాజు పరిస్థితి విషయంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను స్థానికులు వైద్య చికిత్సల నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంపై దుమ్ముగూడెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రక్తదానం మహాదానం

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**
భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని బ్లడ్ బ్యాంక్ నందు ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సూచన మేరకు హాస్పిటల్‌లోని బ్లడ్ బ్యాంక్ నందు డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల వారి విద్యార్థులు, 212 బెటాలియన్ సిఆర్పిఎఫ్ ఎటపాక, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి హాస్పిటల్ సూపరిండెంట్ ముదిగొండ రామకృష్ణ మాట్లాడుతూ.. నాలుగు రాష్ట్రాలకు కేంద్ర బిందువైన భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు ఎక్కువ మంది గర్భిణీ మహిళలు, తల సేమియా, సికిల్ సెల్ అనీమియా, వివిధ రక్తహీనతతో బాధపడుతున్న వారు వైద్యశాలకు చికిత్స కోసం వస్తూ ఉంటారు. కాబట్టి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు రక్తం అవసరం అనేది ఎక్కువగా ఉంటుందని, రక్త కొరతను నివారించడం కోసం బుధవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. అడగగానే స్పందించి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మి, సెక్రటరీ జకరయ్య, కరస్పాండెంట్ రాజశేఖర్, సిఆర్పిఎఫ్ కమాండెంట్ దీపక్ కుమార్, వాత్సవలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 25 మంది విద్యార్థులు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. ఒక రక్తదానం వలనే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ ముదిగొండ రామకృష్ణ, ఆర్ఎంఒ వై.రాజశేఖర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్లు చందు, శ్రీను, హాస్పిటల్ సిబ్బంది, శేఖర్, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుంది

దుగ్గొండి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులను బుధవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న హన్మకొండ, వరంగల్ జిల్లాల అథ్లెటిక్స్ అసోసియేషన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించారు. వివిధ పోటీలలో మహాత్మజ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులు 16మంది పాల్గొని బహుమతులు, మెమోంటో సర్టిఫికెట్లను పొందారు. అండర్ 10 విభాగంలో ఎస్. శివకుమార్ వందమీటర్ ద్వితీయ బహుమతిని పీ.నాని వంద మీటర్లో తృతీయ 300 మీటర్‌తో తృతీయ బహుమతి వెండి కంస్య పథకాలతో మెమెంటో సర్టిఫికెట్లు సాధించారు. అండర్ 12లో ఎస్.జోగేందర్ 100 మీటర్,400 మీటర్, 600 మీటర్, లాంగ్ జంప్ విభాగంలో ప్రథమ బమమతితో పాటు గోల్డ్ మెడల్ సాధించారు. అండర్ 14లో ట్రయథిల్లన్ విభాగంలో బి.తరుణ్, తృతీయ బహుమతి, కాంస్య మెరిట్ సర్టిఫికెట్ సాధించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, సుకుమార్, ప్రభాకర్, రాజు, బషీర్, వీరేందర్, కృష్ణమూర్తి, సందీప్, ఎన్.రమేష్, లక్ష్మణ్, సునిత, అనిత, పీఈటీ సతీష్, ప్రేమలత, శేఖర్, బాలకొమురెల్లి, వెంకన్న, సుమన్, నరేష్, రవీందర్, రాధిక, బుచ్చయ్య అరుణ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దేవాలయంలో 35వ అన్నదానం



నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఆలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సవంలో 35వ మహాన్నదానం దాతలు కి.శే.వీరయ్య సూర్య జ్ఞాపకార్థం వారి కుమారులు నర్సంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ ములుగు అశోక్, తాటికొండ శ్రీనివాస్ ఫర్టిలైజర్ అసోసియేషన్ నర్సంపేట జంగిలి రమేష్, రమాదేవి, దేశ శివకుమార్ సుజాత, ఓంసాయి రియల్ ఎస్టేట్ నర్సంపేట రాహుల్ వర్మ లాస్యటుడే మధుసూదన్‌దేవకి చిలకమ్మనగర్‌లు చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి అర్చకులు నిరాకర సాహు పూజ నిర్వాహణలో అభిషేకాలు జరపగా స్వామివారి నైవేధ్యాన్ని శిరస్సుపై దరించి పదునెట్టాంబడి ముందు ఆవరణలో మాలదరస్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్తా, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణుగుప్తా, మల్యాల రాజుగుప్తా, శింగిరికొండ వేణుగోపాల్‌గుప్తా, శింగిరికొండ రామ్‌రాజ్ అరుణగుప్తా, ఆలయ కమిటీ అర్చకులు గురుస్వాములు, గుమస్తాలు, వంటశాల బృందంతో రాము శ్రీదర్‌రాజు, భరత్ కార్తిక్ తదుపరి దాతలు బంధు మిత్రులు కుటుంబ సభ్యులు పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్‌కు మల్లంపల్లి విద్యార్థిని ఎన్నిక

దుగ్గొండి, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌కు చెందిన ఏ.కీర్తణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్‌కు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ అన్నారు. మండలంలోని స్థానిక పాఠ శాలలో బుధవారం కీర్తణ రాష్ట్ర స్థాయి స్టాఫ్‌బాల్‌కు ఎంపికైనందున విద్యార్థినిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పీఈటీ వీరగాని స్వప్న మాట్లాడుతూ ఈ నెల 14న కాకతీయ యూనివర్సిటీలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 17 సంవత్సరాల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైందన్నారు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో నిర్మల్‌లో రాష్ట్ర స్థాయి స్టాఫ్‌బాల్ పోటీల్లో పాల్గొంటార న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు భవిష్యత్‌లో మంచి మార్గం చూపిస్తాయన్నారు. ఆటలతో మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందిస్తుందన్నారు. కష్టపడి ఇష్టంతో ఆడితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. అనంతరం విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చుక్క రమేష్, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, ఉపాధ్యాయులు రాధా రాణి, కృపాల్, శ్రీనివాస్, మహేందర్, రావుల దేవేందర్, రఘునాథం, సుధాకర్, కిషన్, నాగరాణి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలతో ఆర్టీసీ కార్మికులు

ప్రభాతవార్త-బాలసముద్రం:

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 9 సంవత్సరాలు ఆర్టీసీ కార్మికులు అనేక కష్టాలు పడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కసారి పేస్కేల్ జరిగింది. ఆ తరువాత ఇంతవరకు అనగా 2017, 2021 పీఆర్సీలు జరగవలసి ఉండగా ఇంతవరకు జరగలేదు. అంతేకాక తొమ్మిది సంవత్సరాల క్రితం జరిగిన పీఆర్సీకి సంబంధించిన 50 శాతం బాండ్ పైసలు కూడా కార్మికులకు ఇంతవరకు అందలేదు. మరో పక్క సిసిఎస్, పిఎఫ్‌లలో కార్మికులు జమ చేసిన వందలాది కోట్ల రూపాయలను గత ప్రభుత్వం వాడుకుంది. అత్యవసర సమయాల్లో కార్మికులకు అవసరమైనప్పుడు లోన్లు పెట్టుకోకుండా ఒక్క రూపాయి కూడా వారి అవసరాలకు అందలేదు. ఒక్క పక్క పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీతాలు లేకపోవడంతో ఆర్టీసి కార్మికులు అప్పుల పాలై అప్పులు తీర్చలేక తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ వస్తే తమ కష్టాలు తీరుతాయని ఎంతో ఆశతో కార్మికులు ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి కార్మికుల పాత్ర ఎప్పటికీ మరువలేనిది ఉద్యమ సమయంలో తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడి బస్సులను అక్కడే నిలిపివేసి సుమారు 27 రోజులు సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. వారి సమ్మెతో యావత్ తెలంగాణ స్తంబించింది. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది కార్మికులు జైళ్ల పాలై అనేక కేసులలో కోర్టు చుట్టూ తిరిగారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి కార్మికుల పాత్ర తెలంగాణ చరిత్రలో మరువ లేనిది, కానీ తెలంగాణ వచ్చినంక వారి ఆశలు అడియాశలయ్యాయి. గత్యంతరం లేని పరిస్థితిలో 2019లో 55 రోజులు సమ్మె కారణంగా టిఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వం తో పోలీస్ యంత్రాంగం ద్వారా కార్మికులకు ఉక్కు పాదం మోపి వేలాది కార్మికులపై కేసులు పెట్టింది. ప్రభుత్వం నిర్బంధకాండ కారణంగా సుమారు 38 మంది కార్మికులు చనిపోయారు. చివరకు మునుగోడు ఉప ఎన్నికల్లో ఆర్టీసి కార్మికుల ఓట్లు వేయించుకొని ఎన్నికల్లో గెలిచిన తర్వాత మొండి చెయ్యి చూపించింది. అంతేకాక ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం పేరుతో ఎన్నికల ముందు మరోసారి మోసం చేసింది. టిఆర్ఎస్ ప్రభుత్వం వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలన్నీ ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాయి. ప్రధాన సంఘాలైన అశ్వద్ధామరెడ్డి నాయకత్వం లోని తెలంగాణ మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ తదితర అనేక సంఘాలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడంతో ఆర్టీసి కార్మికులు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆర్టీసి కార్మికులకు చేసిన వాగ్దానం వెంటనే అమలు చేయాలని కోటి ఆశలతో ఆర్టీసి కార్మికులు ఎదురుచూస్తున్నారు.




## భారతమ్మ మృతి పార్టీకి తీరని లోటు: ప్రసాద్



చింతకాని, డిసెంబర్ 20, ప్రభాతవార్త :

భారతమ్మ మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ బుధవారం పేర్కొన్నారు. కొదుమూరు ఉప సర్పంచ్ అనబోతు వీరబాబు మాతృమూర్తి అనుబోతు భారతమ్మ (654) అనారోగ్యంతో బుధవారం మరణించారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కొదుమూరులోని భారతమ్మ భౌతిక కాయాన్నిసందర్శించి మృతదేహంపై పార్టీ జెండా ఉంచి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు కొండపర్తి గోవిందరావు, మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జున్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కూచిపూడి రవి, గ్రామ సర్పంచ్ నక్కనబోయిన సుజాత, కృష్ణ, ఎంపీటీసీ నారపోగు హేమ, నాగార్జున తదితరులు పాల్గొని భారతమ్మ మృతదేహానికి నివాళులర్పించారు.

## దివ్యాంగ బాలుడికి సహాయ పరికరం పంపిణీ



చింతకాని,డిసెంబర్ 20, ప్రభాతవార్త :

మండల పరిధిలోని బస్వాపురం గ్రామానికి చెందిన పాలకుర్తి మనోజ్‌కుమార్ అనే పాక్షిక పక్షపాతంతో బాధపడుతున్న బాలుడికి తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్, అలింకో వారి సహకారంతో బుధవారం ట్రై సైకిల్ ( మూడు చక్రాల సైకిల్) ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్ళుగా మనోజ్‌కుమార్ శారీరక దివ్యాంగులు కావడంతో ఎంతో ఇబ్బంది పడుతున్నాడని దీనిని దృష్టిలో ఉంచుకొని పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లచ్చగూడెం హై స్కూల్‌ప్రధానోపాధ్యాయులు షేక్ మహమ్మద్ హుస్సేన్, గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, లచ్చగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సురేష్, అంగన్వాడీ టీచర్ రమాదేవి, భవిత కేంద్ర నిర్వాహకులు కవి, కొండల శ్రీనివాస్, కృష్ణారావు, ఐఈ ఆర్పి, కేర్ గివింగ్ వాలంటీర్ లలితకుమారి, బాలుడి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ టేబుల్ టెన్నిస్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీలో వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులలో టేబుల్ టెన్నిస్ జట్టును ఎంపికచేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాస రావు తెలిపారు. వీరు అమిత్ యూనివర్శిటీ చెన్నైలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.




## అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయి క్రీడలకు గురుకులం విద్యార్థులు ఎంపిక

*ములకలపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన ములకలపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాలకు చెందిన విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సునీత బుధవారం తెలిపారు. అండర్-14, 16, 12, 16 పరుగుపందెంలో పి.అఖిలసాయి(బంగారు పతకం), టి.దివ్యశ్రీ(బంగారుపతకం), పి.లోహిత(సిల్వర్ పతకం), ఎన్.భావన(సిల్వర్‌పతకం)లు సాధించగా అండర్-14 లాంగ్‌జంప్‌లో కె.ఇందు సిల్వర్‌పతకం, అండర్-14 600 మీటర్ల పరుగుపందెంలో ఐ.శ్రీహర్షిత(బ్రౌంజ్), అండర్-16లో టి.దివ్యశ్రీ బ్రౌంజ్ పతకాలు సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. అండర్-17 కబడ్డీ ఎస్‌జీఎఫ్ గేమ్స్‌లో ప్రణతిశ్రీ, సుమాంజలి, విజయకుమారిలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని వీరిని ఆమెతో పాటు పీడీ, పీఈటీ నాన్సి, సుజాతలతో పాటు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి క్రీడలు హన్మకొండలో జరగనున్నట్లు ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

*చుంచుపల్లి, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



గౌతంపూర్‌కాలనీ పంచాయతీలో సీనియర్ కాంగ్రెస్‌నాయకుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలిపాక సత్యనారాయణ, సుబ్బారెడ్డి, అబ్బులు ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ కరుణాకర్, లక్ష్మణ్, రత్నకుమార్, టైలర్ రవీందర్, నారాయణ, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిల్వచేసిన ఇసుక సీజ్ చేసిన అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 :*

మణుగూరు మండలంలోని రామానుజవరం, సాంబాయిగూడెం గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో అక్రమంగా గోదావరి నుండి తరలించి నిల్వ ఉంచిన ఇసుకను బుధవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి ఆదేశాల మేరకు అక్రమ ఇసుక నిల్వలు గుర్తించి రెవెన్యూ అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు.



## ఏజెన్సీలో దొంగల బెడద

### కిరాణా షాపులో సుమారు లక్షన్నర చోరీ

### భయం గుప్పెట్లో ఏజెన్సీ ప్రాంత ప్రజలు

*ఆళ్లపల్లి డిసెంబర్20(ప్రభాతవార్త):*



ఏజెన్సీ లో కిరాణా షాపులో నగదు చోరీ కావడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డఏజెన్సీ ప్రాంతప్రజలు. వివరాలలో కెళితే మండలకేంద్రంలో మంగ్లవారం మర్కోడు గ్రామంలో రణం మల్లిఖార్జున్ కిరాణా షాపులో సమారు లక్షన్నరపైగా నగదు చోరీ కావడంతో ఏజెన్సీప్రాంత ప్రజలు అవక్కాయారు. మంగ్లవారం రాత్రి 9.45 నిమిషాలకు యదావిదిగా కిరాణాషాపుబంద్ చేసి ఇంటిపోయిన యజమానులు ఉదయం.బుధవారం కిరాణషాపు యజమానిషాపు వద్దకు వెళ్లగానే షాపు తలుపులు తీసిఉండటంతో బయపడి తక్షణమే స్థానిక ఎస్సై సమాచారం ఇవ్వడంతో ఎస్సై రతీష్ సంఘటన స్థలానికి సిబ్బందితో క్లూస్‌టీం ఎర్పాటు చేసి కిరాణ షాపును పరిశీలించారు. సీసీ పుటేజ్ ఆదరంగా రాత్రి 10 గంటల సమయంలో చోరీ జరిగిందని నిర్దాన కావడంతో దుండగులు తలుపులు పగలుకొట్టి నగదును చోరీ కావడం గ్రామ ప్రజలు పల్లె గ్రామాలల్లో ఇంతకు ముందు ఎన్నడు దోంగతాలు జరగలేదని ఇదే మొదటి సారి కావడంతో ప్రజలు ఇలాంటి దొంగతనాలు జరగకుండా అరికట్టాలని తక్షణమే చోరీ చేసిన దండగుటను శిక్షించాలని వారి ఆవేదన వ్యక్తం చేశారు.

## మీ హక్కుల కోసం నిలదీస్తాం

### -విప్లవ కార్మిక సంఘాల కూటమికి ఓటు వేయాలి

### -ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షులు వెంకటేశ్వరరావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 :*



సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో విప్లవ కార్మిక సంఘా కూటమికి ఓటు వేయాలని, మీ హక్కుల కోసం యామాజాన్యాన్ని, ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో పర్యటించి ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో భాగంగా ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోడ్ ఆఫ్ డిసిప్లేన్ పేరుతో కార్మిక సంఘాల గొంతుని, కార్మికుల హక్కులు కాలరాసే వ్యవహారాలను ఎండగట్టాలన్నారు. నిరంతరం కార్మికుల పక్షాన పోరాడే విప్లవ కార్మిక సంఘాలైన చక్రంలో సుత్తి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జె.సీతారామయ్య, నాసర్ పాషా, సిద్దయ్య, నాగేశ్వరరావు, అనురాధ, రాసుద్దీన్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పాలకుర్తి మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీవీ.శ్రీనివాస్ పిలువు మేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశాలతో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పాలకుర్తి ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశాలతో పార్లమెంట్, రాజ్యసభ సభ్యుల సస్పెన్షన్‌కు నిరసనగా పెరిగిన పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా దేశంలో పెరుగుతున్న నిరుద్యోగానికి నిరసనగా బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్, పాల్గొన్నారు.

## గులాబీ పార్టీవిడిచి సీపిఐలో దళిత కుటుంబాలు

*ఆళ్లపల్లి డిసెంబర్20(ప్రభాతవార్త):*



జిల్లా కేంద్రంలో ఆళ్లపల్లి గ్రామానికి చెందిన 11 దళితకుటుంబాలు బుదవారం సీపిఐ జిల్లా కార్యలయంలోసీపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష ఆద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని వీడి11 దళితకుటుంబాలు సీపిఐ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి సీపిఐ పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వీరు కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారేనని కొన్ని కారణాల వల్ల బీఆర్ఎస్ లోకి వెళ్లి మళ్లీ సీపిఐ పార్టీలోకి వచ్చారని వారు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఓడినా గెలిసినా ఎప్పుడు ప్రజలతోనే ఉంటుందని వివిధ పార్టీలు వచ్చి పోతుంటాయని కమ్యూనిస్టుపార్టీ ఎన్ని సంవత్సరాలైనా ప్రజల మద్యలోనే ఉంటుందని వారు దీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కండే రాంబాబు,క్రిష్ణ,మోహన్‌రావు,ముసలయ్య,రామ్మూర్తి వైస్ ఎంపీపి రేసు ఎల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

## క్రిస్మస్ వేడుకలపై సమావేశం

*కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కొన్ని సంఘాలపాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం క్రిస్మస్ వేడుకలకు నియోజకవర్గంలోని అన్నిర మండలాల్లో పాస్టర్లతో నిర్వహించేందుకు ఈ కమిటీని ఏర్పాటు చేశారు. వారిని సీసీవోసీ కమిటీ సభ్యులతో ఎన్నుకున్నారని, అధ్యక్షుడిగా సదానందం, కార్యదర్శిగా జాన్ సందీప్, ట్రెజరర్‌గా తామస్‌లు ఎన్నుకున్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిణీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పాల కుర్తి మండలం లక్ష్మీ నారాయణపురం గ్రామానికి చెందిన మద్ది కుంట్ల చంద్రయ్య అనా రోగ్యంతో మరణించ గా కుటుంబ సభ్యు లను పరామర్శించి 25కిలోల బియ్యం, నిత్యావ సరాలను ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్‌లు అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్‌కు ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందచేసిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మహిళ రాజమణి మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. అనంతరం కుటుంబ సభ్యులకుఆర్థిక సాయం అందచేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ ఎప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు లింగాలఘణపురంలో మండలసభ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా లింగాలఘణపురం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 21(గురువారం) మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేందర్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ చిట్ల జయశ్రీ అధ్యక్షతన జరిగే ఈ మండల సమావేశానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. సభకు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# మెయిన్ వర్క్‌షాప్‌లో హెచ్‌ఎంఎస్ ప్రచారం



కొత్తగూడెం, డిసెంబర్ 20 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ ఏరియాలోని హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ నెల 27వ తేదీన జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్మికుల సమస్యలను పెడచెవిన పెట్టి కార్మిక శక్తి నిర్వీర్యం చేసిన సంఘాలను ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని, కార్మికులను హెచ్‌ఎంఎస్ నాయకులు పిలుపునిచ్చారు. అంతేకాకుండా సంస్థ వ్యాప్తంగా కార్మికులకు జరిగిన అన్యాయాలను వారి పక్షాన నిలబడి హెచ్‌ఎంఎస్ యూనియన్ పోరాట పటిమను గుర్తించాలని కార్మికులను జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడానికి హెచ్‌ఎంఎస్ సంఘం గుర్తింపు సంఘంగా ఏర్పడటం కోసం ఓటు ద్వారా మీ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణారావు, గౌస్, గోడ రమేష్, యాకూబ్, ఆంజనేయులు, ఆసిఫ్, ప్రసాద్, గంగాధర్‌లు పాల్గొన్నారు.




## కేవీకే ఆధ్వర్యంలో రబీ సీజన్‌లో వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన

చుంచుపల్లి, డిసెంబర్ 20 - (ప్రభాతవార్త): కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చుంచుపల్లి గ్రామంలో రవీ సీజన్‌లో వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ప్రస్తుత సీజన్‌లో వరి పండించే రైతులు నారుపోసుకోలేక పోయినట్లైతే నేరుగా దమ్ముచేసిన పొలంలో 24 గంటలు నానబెట్టిన వరి విత్తనాలు ఎకరానికి 15 నుంచి 20 కిలోల వెద జల్లుకోవచ్చని అన్నారు. దీనివల్ల రైతులకు సమయం ఆదా కావడమే కాకుండా ఖర్చు కుడా తగ్గుతుందని, దిగుబడులు కూడా సాధించవచ్చని అన్నారు. పంట కూడా పది రోజులు ముందుగానే కోతకు వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఏవో రాజేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## చింతలచెరువు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వాలి

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

పాల్వంచ, డిసెంబర్ 20 - (ప్రభాతవార్త):



పాత పాల్వంచలోని చింతలచెరువు ఆయకట్టు రైతుల రెండవ పంటకు, యాసంగి పంటకు నీరు ఇవ్వాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం చింతలచెరువు ఆయకట్టు రైతులు, చేపల కమిటీ సభ్యులతో ఇరిగేషన్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరి పంట పూర్తిగా దెబ్బతిందని, రైతులు తీవ్రంగా నష్టపోయారని, రెండవ పంటకు నీరు ఇవ్వకపోతే రైతులు మరింత నష్టపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ అర్జున్, డీఈ రాణి, ఏఈఈ మంగులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సాగిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ

ములకలపల్లి, డిసెంబర్ 20 (ప్రభాతవార్త): 2022-2023 సంవత్సరానికి గాను ఉపాధిహామీ పథకంలో పనుల నిర్వహణకు సంబంధించి 15వ విడత సామాజిక తనిఖీ(ఒపెన్‌ఫోరం) సాదాసీదాగా సాగింది. ఈ సామాజిక తనిఖీకి అడిషనల్ డీఆర్‌డీవో రవి, విజిలెన్స్ ఆఫీసర్ రమణ, అనూష, అంబుడ్స్‌పర్సన్ నాగప్రకాష్‌లు హాజరై సామాజిక తనిఖీ వివరాలను ఒపెన్‌ఫోరంలో చర్చించారు. మండలంలో 20 పంచాయతీల్లో మొత్తం రూ.5,27,51,518 పనులు నిర్వహించగా ఆ పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ చేశారు. ఇందులో పనుల్లో అవకతవకలు చోటుచేసుకోవడంతో పలువురు ఉపాధిహామీ సిబ్బంది నుంచి రూ.23,732 రికవరీ చేయగా రూ.14వేలు జరిమానా విధించారు. ఈ సామాజిక తనిఖీలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీవో లక్ష్మయ్య, ఎస్ఆర్‌పీ, ఉపాధిహామీ ఫీల్డ్, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అవినీతి అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

కొత్తగూడెం, డిసెంబర్ 20 - (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అధికారులను బదిలీలు చేసి చేతులు దులుపుకోకుండా వీరి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జి యెర్రా కామేష్ అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోనే అత్యంత అవినీతి అధికారిగా పేరున్న మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్‌ను బదిలీ చేయడంలో బీఎస్పీ పోరాటం ఉందని, కోవిడ్‌ను అడ్డుపెట్టుకొని ఫార్మా రంగాలను ప్రైవేట్ ఆస్పత్రులను మేనేజ్ చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. ఆ అవినీతి సొమ్ముతో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రభుత్వ అధికారిగా ఉంటూ నియోజకవర్గంలో అవినీతి సొమ్ముతో ఒక రాజకీయ నాయకుడి మాదిరి పెతనతనం చెలాయించాడని, గడల శ్రీనివాస్ హయాంలో జరిగిన ప్రతీ పనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో శనిగరపు నిరంజన్ కుమార్, బన్ను, సందెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య తల్లిదండ్రుల సంఘం అధ్యక్షునిగా అయితా

ములకలపల్లి, డిసెంబర్ 20 (ప్రభాతవార్త): మండల కేంద్రమైన ములకలపల్లిలో ఐక్య తల్లిదండ్రుల సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ జిల్లా సెలక్షన్‌బోర్డు చైర్మన్ చిప్పా రాంప్రసాద్, జిల్లా అధ్యక్షులు పి.వసంత సమక్షంలో ఎన్నుకున్నారు. కమిటీ మండల నూతన అధ్యక్షునిగా అయితా శేషగిరిరావు, మండల ప్రధాన కార్యదర్శులుగా శ్రీరాముల నాగేశ్వరరావు, శెనగపాటి రవి, పుష్పాల చందర్‌రావు, మండల కార్యనిర్వాహక అధ్యక్షులుగా పద్దం నర్సింహరావు, పువ్వాల లలితారావు, అదనపు అధ్యక్షులుగా మిరియాల శ్రీనివాసరావు, పుల్లూరి వేనుగోపాల్, కొదుమూరు వీరగోపాల్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షునికి సెలక్షన్ బోర్డు జిల్లా కమిటీ బాధ్యులు నియామక పత్రాన్ని అందజేశారు. ఆ సంఘం బాధ్యులు శంకరాచారి, మేకల వెంకటేశ్వర్లు, శెనగపాటి సీతారాములు, బిక్కుమళ్ల భాస్కర్‌లు పాల్గొన్నారు.



## ఐఎన్‌టీయూసీలో చేరికలు

కొత్తగూడెం, డిసెంబర్ 20 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి నుంచి ఈపీ ఆపరేటర్లు, కొంత మంది కార్మికులు దాదాపు 60 మంది కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్ ఆధ్వర్యంలో జేవీఆర్‌వోసీ పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో మరికొంత మంది కార్మికులు టీబీజీకేఎస్ నుంచి ఐఎన్‌టీయూసీలో చేరారు. ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ ఆశయాలు మేరకు తామంతా పనిచేస్తామని, యూనియన్ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వాముల పడిపూజ

పాల్వంచ, డిసెంబర్ 20 - (ప్రభాతవార్త): పాత పాల్వంచలోని ఆంజనేయస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి నిర్వహించిన పడిపూజ, భజన కార్యక్రమాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. గురుస్వాములు బండెల శ్రీనివాసరావు, మల్లెల నాగేంద్రం, పాండురంగాపురం చారీ, ముదిగొండ వెంకన్నలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాలను సన్మానించారు. అయ్యప్పస్వామి దేవాలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



# అన్ని వేళలా అండగా ఉంటా

**-మున్నూరు కాపు సంఘం సమావేశంలో ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 ః అన్ని వేళల మున్నూరుకాపులకు అండగా ఉంటానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని వేణు రెస్టారెంట్ ఫంక్షన్ హాల్ నందు పినపాక నిర్వహించిన మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో మున్నూరు కాపులకు ఇచ్చిన మాట ప్రకారం కళ్యాణ మండపాన్ని పూర్తి చేసి అప్పగిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మ్యానిఫెస్టోలో మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. తొలుత మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయంను పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ వలసాల వెంకటరామారావు, మణుగూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, డాక్టర్ గాజుల కోటేశ్వరరావు, గోపిశెట్టి శివయ్య, ఆవుల కనకయ్య, మర్రి సారంగపాణి, మల్లయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, బాబు, ముత్తయ్య, బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాజుల రమేష్‌కుమార్, గాజుల పూర్ణచందర్‌రావు, నాగేశ్వరరావు, అశ్వాపురం మున్నూరు కాపు సంఘం నాయకులు ఉసా అనిల్‌కుమార్, కమటం సురేష్, నరేష్, సురేందర్,బూర్గంపాడు మండల నాయకులు వేణు, రామారావు, పినపాక మండలం నాయకులు బొడ్డు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.



## గరిమెళ్లపాడు నర్సరీని పరిశీలించిన ఐటీడీఏ పీవో

చుంచుపల్లి, డిసెంబర్ 20 - ప్రభాతవార్త: మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో ఉన్న గరిమెళ్లపాడు గ్రామంలో ఉన్న నర్సరీ, పండ్ల తోటలను ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ పరిశీలించారు. రహదారి ప్రతిపాదన రైల్వే ట్రాక్‌పై వంతెన నిర్మాణం, మామిడి, జామ తోటల అభివృద్ధి, స్థానికులకు ఈ తోటల్లో ఉపాధి కల్పించడం, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు, ఎరకం భూమిలో మునగ పెంపకం, తదితర అంశాలపై సమీక్షించారు. ఆయన వెంట తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో మందా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సర్పంచ్ పద్మ, ఏపీవో డేవిడ్ రాజ్, స్పెషల్ ఆఫీసర్ సురేష్, పంచాయతీ కార్యదర్శులు రఘు, భాష, ఉపేందర్, రఘుపతి, పిల్లి నాగరాజు, అనీల్‌లు పాల్గొన్నారు.

## దీపాలంకరణ పోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 ః




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు సింగరేణి డే సందర్భంగా మంగళవారం రాత్రి మహిళలకు దీపాలంకరణ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ కవిత, సభ్యులు రమా, భాస్కరి, కవిత, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సేవా సెక్రటరీ షాకీరా, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశి ఉత్సవాల కరపత్రం విడుదల చేసిన కలెక్టర్

కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త: ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు భద్రాచలం విచ్చేయు భక్తులకు సమాచార కరపత్రం ఉపయోగపడుతుందని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీని తన ఛాంబర్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఉత్సవాల సమాచారాన్ని భక్తులు తెలుసుకోవ దానికి ఈ కరపత్రం సమగ్ర సమాచారంతో పాటు బస్సులు, రైళ్లు, లడ్డూ ప్రసాదాలు, కౌంటర్లు, మరుగుదొడ్లు, పార్కింగ్ స్థలాలు, ప్రాథమిక వైద్య కేంద్రాలు తదితర సమాచారం పొందువర్చడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మదుసూదన్ రాజు, డీపీఆర్‌వో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఎంహెచ్‌వో శిరీష, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావులు పాల్గొన్నారు.

# ప్రతి డిమాండ్‌ను సాధించి పెట్టాం




**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 యావత్ సింగరేణి కార్మిక వర్గానికి గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి డిమాండ్‌ను టీబీజీకేఎస్ సాధించి పెట్టిందని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం కేపీయూజీ మైన్ గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27 తేదీన సింగరేణిలో జరగబోయే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు సింగరేణి పరిశ్రమ భవిష్యత్తు, కార్మికుల భవిష్యత్తు తేల్చనున్నా యని అన్నారు. అనునిత్యం కార్మికుల పక్షాన పోరాడే టీబీజీకేఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జాతీయ సంఘాలు హక్కులు పోగొట్టడమే తప్ప తిరిగి తీసుకురాలేదన్నారు. సింగరేణి సంస్థలో ప్రైవేటీకరణను మరింత వేగం పెంచిన సంఘాలు ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీలే అని అన్నారు. ఆ రెండు సంఘాలు టీబీజీ కేఎస్‌పై అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమైన విధానం అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజీ, సీహెచ్‌వీ రెడ్డి, వర్మ, నాగెల్లి వెంకటేశ్వర్లు, సురేష్, శ్రీనివాస్, అఖిల్, సాగర్, మహేష్ పాల్గొన్నారు.

## వన్‌టౌన్‌ను సందర్శించిన ఎస్‌డీపీవో

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:



కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేష న్‌ను ఎస్‌డీపీవో రెహమాన్ సందర్శిం చారు. ప్రతీ రికార్డులు పరిశీలించి స్టేషన్‌లో వచ్చే ఫిర్యాదులతో మంచిగా ప్రతీ సిబ్బంది ప్రవర్తించి వారి సమస్యని తొందరగా పరిష్కరించాలని సూచించారు. భార్యాభర్తల పంచాయతీల కౌన్సిలింగ్ ఎలా చేస్తున్నారని, పలు అంశాలపై పోలీస్ స్టేషన్ సిబ్బందితో చర్చించడం జరిగింది. వన్‌టౌన్ సీఐ కరుణాకర్, ఎస్సై శ్రీనివాస్, విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఫాస్ట్రాక్ పోక్సో కోర్టులో ఫుల్‌టైం జుడీషియల్ ఆఫీసర్‌ను నియమించాలి

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త: అత్యాచారం, లైంగిక నేరాలకు వ్యతిరేకంగా పిల్లల రక్షణ కోసం ఫాస్ట్రాక్ సెషన్స్ కోర్టు ఏర్పాటు అయినప్పటికీ పూర్తి స్థాయిజుడీషియల్ ఆఫీసర్ నియమించలేదని, వెంటనే ఫుల్‌టైం జుడీషియల్ ఆఫీసర్‌ను నియమించాలని న్యాయవాద పరిషత్ జిల్లా యూనిట్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీస్, కన్స్యూమర్ కోర్టు ఏర్పాటు చేయాలని, అదనపు బాధ్యతగా నిర్వహిస్తుండగా వల్ల కేసు పురోగతి ఆలస్యం అవుతోందని, తద్వారా బాధితులకు ఇబ్బంది జరుగుతుందని జిల్లా యూనిట్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, వేణుబాసురావు, విఠల్ పాతూరి, కొప్పద మురళి, రామారావు, అరికెల రవికుమార్, శివకుమార్, మధుకర్, రవితేజ, రమేష్ నాయక్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ముక్కోటి, వైకుంఠ ఏకాదశి పూర్తి సమాచారం కోసం క్యూఆర్ కోడ్

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త: ముక్కోటి వైకుంఠ ఏకాదశి 2023 సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూట్, పార్కింగ్ స్థలాలు, లడ్డూ ప్రసాదం, స్టాల్స్, వైకుంఠ ద్వార దర్శనం, సెక్టార్ ప్లాన్ గురించి పూర్తి సమాచారం కోసం క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వినీత్ తెలిపారు. మరింత సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసుకోవాలని చెప్పారు.

# బలరామవతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు శ్రీకృష్ణవతారంలో దర్శనమివ్వనున్న రాముడు**





**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి బుధవారం దశవతారాలలోని ఎనిమిదవ అవతారమైన బలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొదటగా అర్చకస్వాములు ఉత్స వమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన అధికారులు కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగు రంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి బలరామవతారం విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ..శ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో జన్మించి " కృషితో నాస్తి దుర్భిక్షం అన్న దానికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణుడికి అన్నగా నిలిచి, ఆయనకు ధర్మస్థాపనలో సహకరించిన అవతారం శ్రీ బలరామావతారం. సంకర్షణునిగా పిలువపడే బలరాముడు ప్రబలంబాసురుడనే రాక్షసుని సంహరించాడు. ఈ అవతారాన్ని దర్శించిన వారికి మాందిగుళికా గ్రహాల బాధలు తొలగిపోతాయని భక్తులకు వివరించారు. బలరామవతారంలో ఉన్న స్వామి వారిని అనేక మంది భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీస్వామి తిరువీధి సేవ ద్వారా భక్తులందరికి దర్శనమిస్తూ దేవస్థాన పురవీధులలో తిరిగి దేవస్థానంలోకి చేరుకున్నారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణ లో ఈ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా కార్యక్రమంలో దేవస్థాన అధికారులు భవాని రామకృష్ణ, లింగాల సాయిబాబా, వెంకటేశ్వర్లు, నిరంజన్‌లు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీస్వామి వారు గురువారం శ్రీకృష్ణవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం మిథిలా స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు రామచంద్రపురంకు చెందిన వై.శిఖాముని ఆధ్వర్యంలో శ్రీరామపాదుకా పట్టాభిషేకం - హరికథను వినిపించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుండి 5.30 గంటల వరకు గుంటూరుకు చెందిన రాధామాధవ నాట్యక్షేత్రం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. 5.30 గంటల 6 గంటల వరకు విజయవాడకు చెందిన రాధామాధవ నాట్యక్షేత్రం ఆధ్వర్యంలో సంగీత కచేరి ఆకట్టుకుంది. 6 గంటల నుండి 6.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన పరంపర బృందం భరతనాట్యం, 6.30 గంటల నుండి 7 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన వరవీణ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నాదార్చన, 7 గంటల నుండి 7.30 వరకు అమెరికాకు చెందిన నండిపల్లి సాహితి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 7.30 నుండి 8 గంటల వరకు కదిరికు చెందిన హారే శ్రీనివాస శాస్త్రీయ సంగీత శిక్షణాలయం ఆధ్వర్యంలో సంకీర్తనా గానం, 8 గంటల నుండి 8.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన ఎన్.విశ్వశాంతి బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

**-శ్రీ కృష్ణవతారం విశిష్టత**

దేవకీ వసుదేవలకు అష్టమ సంతానంగా జన్మించి, దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు మొదలైన వారిని వధించి, ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి బోధించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. చంద్రగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలను పొందుతారని వేదపండితుల ఉవాఛ.






# జిల్లా గెస్ట్ ఫ్యాకల్టీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 20, ప్రభాతవార్త ః**

ఖమ్మం జిల్లా గెస్ట్ ఫ్యాకల్టీ కమిటీని ఎస్ఆర్ అండ్ బీజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు డా॥ కె రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా డా॥ కె వీరన్న, సెక్రటరీగా జె రాంప్రసాద్, కె శ్రీకాత్, జాయింట్ సెక్రటరీ డా॥ కె హన్మంతరావు, డా॥ ఏ జ్యోతి, ట్రెజరర్ డా॥ కె అబిజిత్‌దేవ్‌లను ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మరో 9మందిని ఎన్ను కున్నారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.... తక్షణమే గెస్ట్ లెక్చరర్‌లను ప్రభుత్వం గుర్తించాలని, ఆటో రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి అప్పారావు, కె ఉష, పావని, సిహెచ్ రాజేష్‌కుమార్, ఎస్‌కె ఆఫ్రోజ్, ఎస్‌కె బకాష్, సిహెచ్ ఆంజనే యులు, ఎస్‌కె షాహిన్, కె ఉపేందర్‌రావ్, ఎం రాజు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా పడిపూజ కార్యక్రమం

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**



ఖమ్మం నాయుడుపేట సుతారి బజార్‌లో వెంకీ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజను నిర్వహించారు. మాల ధారణ ధరించిన స్వాములు పాల్గొని అయ్యప్ప స్వామిని స్మరించుతూ భజన కార్యక్రమం చేపట్టారు. దీక్ష చేసిన భక్తులు ఎంతో పవిత్రంగా టెంకాయను ఇరుముడితో కట్టి శబరిమలకు చేరుకుంటారని, శబరిగిరీశుడి దర్శనానికి వెళ్లే ముందు ఇరుముడి ధరిస్తారని, అయ్యప్ప మాలను ధరించి దీక్ష చేసే భక్తులు నిత్యం స్వామినామ స్మరణతోనే జీవిస్తారని, శరణఘోషలు, భజనలతో స్వామిని పూజిస్తూ 41 రోజుల పాటు కఠిన దీక్ష చేస్తారని అన్నారు. అయితే స్వామిని నెయ్యాభిషేక ప్రియుడని, కర్పూర ప్రియుడని, గందాభిషేక ప్రియుడని, విభూది అభిషేక ప్రియుడు, చక్కర అభిషేక ప్రియుడు అంటారని తెలిపారు. హరిహరసుతుడు అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లే భక్తులు నెయ్యాభిషేకం క్రతువును విశిష్టమైందిగా భావిస్తారని వివరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారుగా 500 మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టే మంగయ్య జయమ్మ దంపతులు, కొట్టే సతీష్, రజిని దంపతులు, నవీన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# పుష్పవతి సంతాప కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ దంపతులు

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

పువ్వాడ కృష్ణ సతీమణి, స్వయాన అజయ్ కుమార్ పిన్ని పువ్వాడ పుష్పవతి దశదిన కార్యక్రమంలో మాజీ మంత్రి దంపతులు పువ్వాడ అజయ్ కుమార్, సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు. పాత కలెక్టరేట్ వెనుక గల వారి నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీక్వెల్‌లో జరిగిన సంతాప సభకు హాజరై ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని స్మరించుకున్నారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ రాం బ్రహ్మం, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందరికీ అందాలి

**- అందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర**

**- జిల్లా ప్రభారి అధికారి రవిష్ ప్రసాద్**

**కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దారిద్ర్య రేఖకు దిగవనున్న అట్టడుగు వర్గాల దరిచేరాలన్న లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టినట్లు భారత ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ జిల్లా ప్రభారి అధికారి రవిష్ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, స్థానిక సం స్థల అదనపు కలెక్టర్లు రాంబాబు, మధు సూదన్ రాజులతో కలిసి బ్యాంకు, వ్యవ సాయ, ఉద్యాన, విద్యా, వైద్య, గిరిజన, విద్యా, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఈడీఎం, మున్సిపల్ కమీషనర్లు తదితర




శాఖల అధికారులతో సమావేశం నిర్వ హించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసు న్న పథకాలు అర్హులైన లబ్దిదారులకు అంద జేయాలని అన్నారు. పథకాలు లబ్దిదా రుల చెంతకు తీసుకెళ్లడమే కాకుండా నూత నంగా అర్హులైన లబ్దిదారులను గుర్తిం చేందుకు ఈ నెల 16 నుంచి జనవరి 26వ తేదీ వరకు వికిసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా అవగామణ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు., ఈ కార్య క్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత, ఎల్డ ఎం రామి రెడ్డి, డీఈవో వెంకటేశ్వర చారీ, డీఎం హెచ్‌వో శిరీష, వ్యవసాయ అధికారి అబి మన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరి యన్న, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.




## మూడు ఇసుక లారీలు పట్టివేత

అశ్వాపురం,డిసెంబర్20,ప్రభాతవార్త.



ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక లారీలను బుధవారం తెల్లవారుజామున అశ్వాపురం పోలీసులు పట్టుకున్నారు. మండలపరిధిలోని గొల్లగూడెం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు మణుగూరు మండలంలోని సాంబాయిగూడెం వద్దగల గోదావరినది నుండి ఎలాంటి అనుమతులు కొత్తగూడెం వైపు తరలిస్తున్న ఇసుకలారీలను స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు.

## ఎమ్మెల్యే పాయంను కలసిన మున్నూరుకాపు సంఘం నాయకులు

అశ్వాపురం,డిసెంబర్20,ప్రభాతవార్త.



మణుగూరు మండలంలో బుధవారం నిర్వహించిన మున్నూరుకాపు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును అశ్వాపురం మండల మున్నూరుకాపు సంఘం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ మాజీ ఎంపీపీ ఊసా అనిల్ సురేందర్ నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షుడు కమటం సురేష్ జెట్టి సాంబశివరావు పర్వత నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలసిన దోసపాటి

అశ్వాపురం,డిసెంబర్20,ప్రభాతవార్త.



పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును బుధవారం దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మణుగూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు.

# ప్రతి పంచాయతీలో పూర్తిస్థాయి పారిశుధ్య పనులు

**మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు**

పినపాక, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీలో స్పెషల్ డ్రైవ్ కింద పూర్తిస్థాయి పారిశుధ్య పనులు చేపడతామని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం గ్రామ పంచాయతీలో గత రెండు రోజుల నుంచి పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుధ్య పనుల్లో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రహదారికి ఇరువైపులా చెత్త, చెదారం పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీలో మురుగు నీరు నిల్వకుండా గుంతలు పూడ్చాలని తెలిపారు. పంచాయతీలో మిషన్ భగీరథ లీకులు లేకుండా చూడాలని, అదేవిధంగా వీధి లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అదేవిధంగా మండలంలో పంచాయతీ రోడ్లపై ట్రాక్టర్ యాజమానులు కేజీ వీల్స్ పట్టాలు లేకుండా తిప్పినట్లయితే ట్రాక్టర్ యాజమానులకు రూ.5000 జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. పంచాయతీ సిబ్బందికి స్థానిక ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ట్రాన్స్‌ఫార్మరలలో రాగిని దొంగిలించిన అంగతకులు

**పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏఈ కావ్య**

పినపాక, డిసెంబర్ 20, ప్రభాతవార్త




మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు పంట నష్టపోయి పెట్టుబడి సైతం రాని రైతులకు దొంగలు చుక్కలు చూపిస్తున్నారు. మండల వ్యాప్తంగా గత వారం రోజుల వ్యవధిలో దొంగలు మూడు విద్యుత్ 25కెవి ట్రాన్స్‌పార్మర్లను ధ్వంసం చేసి విలువైన లోహపు రాగిని దొంగిలించారు. మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కావ్య తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఐలాపురం, చింతల బయ్యారం, మల్లారం గ్రామాలకు చెందిన పలువురు రైతుల 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్లను అందులోని విలువైన కాపర్‌ను దొంగలు దొంగిలించినట్లు బాధిత రైతులు ఇచ్చిన సమాచారం మేరకు అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేయబడి వాటిలోని విలువైన కాపర్ దొంగిలించినట్టు గుర్తించామన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం పోలీసు స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేసినట్లు ఏఈ కావ్య తెలిపారు.



## దానధర్మ ట్రస్టు అన్నదానం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 :

మణుగూరు, భద్రాచలం, అశ్వాపురం మండలాల్లో దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్టు ఛైర్మన్ గంటా రాధ తెలిపారు. ప్రత్యేకంగా మూడు మండలాల్లోని పలు ప్రాంతాల్లో నిరుపేదలకు భోజనం తయారు చేసి అన్నం ప్యాకెట్లు అందజేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం అశ్వాపురం మండలంలోని అరీపా అండ్ రోష్ని అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మణుగూరు, అశ్వాపురం మండలాల్లో పలువురు నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల నెరవేర్చుతాం

**-మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 :



సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నెర్చుతామని మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీలో నిర్వహించిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని అన్నారు. ప్రధాన సమస్యలైన పెరిక్స్ మీద ఇన్‌కాంటాక్స్ మాఫీ చేయిస్తామని అన్నారు. కొత్త బొగ్గు గనులు ప్రారంభించి నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ నాయకులు నామా వెంకటేశ్వరరావు, శ్యాంవర్మ, నరేష్, సోమరాజు, రాజలింగు, పెద్ద నాగయ్య, కృష్ణచేతన్, శివ, ప్రతాప్‌రెడ్డి, కరుణాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ వైద్యం అందిస్తాం

**-సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 20 :

సింగరేణి కార్మికులకు కార్పొరేట్ తరహా వైద్య విధానం అందిస్తామని, ఈ నెల 27 జరిగే ఎన్నికల్లో సీఐటీయూని గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-4 ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. నిరంతరం కార్మికుల పక్షాన నిజాయితీగా పోరాడే సంఘం సీఐటీయూ మాత్రమే అన్నారు. ఒక్క అవకాశం ఇస్తే మార్పుకు శ్రీకారం చుట్టుతామని అన్నారు. రాష్ట్ర నాయకులు కె.బ్రహ్మచారి, ఏరియా బ్రాంచి నాయకులు టీవీఎంవీ ప్రసాద్, లక్ష్మన్‌రావు, ఈశ్వర్‌రావు, కొడిశాల రాములు, సత్యనారాయణ, రాంమూర్తి, విల్సన్, సుమన్, గద్దల శ్రీనివాస్, నర్సింహారావు, సత్రపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మరిపెడ,డిసెంబర్20,ప్రభాతవార్త

మరిపెడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జెడిగా పెండెం గణేష్, ప్రధానోపాధ్యాయురాలిగా బాలనాగు నవ్య వ్యవహరించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉపాధ్యాయులై వినూత్నరీతిలో ఆకట్టుకునే బోధించారు. విద్యార్థి ఉపాధ్యాయులు పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని ఉపాధ్యాయులుగా దీటుగా బోధించామని తాముకూడా భవిష్యత్తులో ఉపాధ్యాయులై సమాజసేవలో పాల్గొంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈవో దేవి, డిప్యూటి డిఈవో ఉష, ఎంఈవో వైశాలి, ప్రధానోపాధ్యాయులు అనంతరావు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మాంత్రిని పరామర్శించిన సిపిఐ నేతలు



కురవి,డిసెంబర్20,ప్రభాతవార్త

మండలంలోని పెద్దతండా మాజీ సర్పంచ్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సోదరుడు గుగులోతు కిషన్‌నాయక్ గుండెపోటుతో మరణించగా కురవికి చెందిన సిపిఐ నాయకులు బుధవారం మాజీ మంత్రిని పరామర్శించారు. కిషన్‌నాయక్ కుమారుడు శ్రీరామ్‌నాయక్, జెడ్పి చైర్‌పర్సన్ ఆంగోతు బిందులను ఓదార్చారు. పరామర్శించినవారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కర్ణం రాజన్న, బుడమ వెంకన్న, పొలెపాక వెంకన్న, కామ సంజీవరావు, బండారి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## భవననిర్మాణ కార్మికులకు అడ్డా స్థలం ఏర్పాటు చేయాలి



గార్ల, డిసెంబర్20 ప్రభాతవార్త:

ఉపాధికోసం నిత్యం మండల కేంద్రానికి వస్తున్న భవననిర్మాణ కార్మికులకు అన్ని సౌకర్యాలతో అడ్డాను ఏర్పాటు చేయాలని భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తడబోయిన శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడ్డాస్థలం ఏర్పాటు చేయాలని తెలంగాణ భవననిర్మాణ కార్మికసంఘం (సిఐటియు) ఆద్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు వివిధ గ్రామాల నుండి కార్మికులు ఉపాధిపనుల కోసం నిత్యం మండలకేంద్రానికి వస్తుంటారని, సరియైన అడ్డా లేకపోవడం మూలాన అనేక ఇబ్బందులు పడుతుంటున్నారన్నారు. భవననిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు వెల్ఫేర్‌బోర్డులో కార్డు లేనివారు తీసుకోవాలని, ఉన్నవారు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. గతప్రభుత్వ హయాంలో భవననిర్మాణరంగంలో ఉన్న నిధులను కార్మికులకు ఉపయోగించకుండా, లక్షబైకులు ఇస్తామని సంబందిత మంత్రి హామీచేసి ఇవ్వక కార్మికులను మోసం చేసిందని ఆవేధన వ్యక్తం చేశారు. కాంగ్రేస్ ప్రభుత్వంలోనైనా కార్మకుల సమస్యల పట్ల స్పందించాలని, ప్రతిమండలానికి కార్మికుల అడ్డా షెడ్లు, మంచినీటి వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు గారె కోటేశ్వరావు, శ్రీశైలం, ప్రసాద్, కొనుగోటి యాకన్న, సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, నాయకులు మౌలానా, తాళ్ళూరి రవీందర్, కంఠెం వెంకన్న, జడశ్రీను, వీరయ్య, సత్యం, లల్లూ, ఏసు,మేస్త్రీలు, కార్మకులు, తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహాపడిపూజ



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్20,ప్రభాతవార్త

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బుధవారం అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప ఆలయ పూజారి నంబుద్రిస్వామితో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును, మాజీ ఎమ్మెల్యే ఆరూరి



రమేష్‌ను ఘనంగా సత్కరించారు. పడిపూజలో నియోజకవర్గంలోని అయ్యప్పస్వాములు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో అయ్యప్ప నామస్మరణ చేశారు. అనంతరం స్వాములకు శంకర్‌నాయక్ బిక్షను వడ్డించి వారితో కలసి బిక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, గురుస్వాములు, కన్నెస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస సేవలు వర్ణణాతీతం




మరిపెడ,డిసెంబర్20,ప్రభాతవార్త

బాల వికాస స్వచ్ఛంద సేవాసంస్థ నిరుపేదలకు చేస్తున్న సేవలు వర్ణణాతీతమని మరిపెడ జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబులు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బాలవికాస స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్దుల ఆధరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ నేటికాలంలో పేదలను గుర్తించి నిత్యవసర సరుకులు, దుస్తులు పంపిణీ చేయడం గర్వకారణమైన విషయం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆపదలో ఉన్న పేదలకు, విద్యార్థులకు ఆర్థికసాయం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రోగ్రామ్ మేనేజర్ లతాప్రతాప్‌రెడ్డి, అమూల్య, సూర్య ఫర్టిలైజర్ ఉప్పల కృష్ణమూర్తి, మహాలక్ష్మి, వై.రమ్య, బాగ్య, మండల కోఆర్డినేటర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

---






## సంస్థ పరిరక్షణకు సహకరించాలని ఖమ్మం సీపిని కోరిన జీఎం



ఇల్లందు,అర్బన్,డిసెంబం20, ప్రబాతవార్త:

ఖమ్మం జిల్లా పోలిస్ కమిషనర్ విష్టువారియర్‌ను ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ మంగళువారం మర్యాదపూర్వకంగ కలిసిపుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగ జీఎంతో సీపి మాట్లాడుతూ,ఇల్లందు ఏరియాలోని గనులపరిస్థితి,కార్మికుల సంక్షేమ వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఇల్లందు ఏరియాకు సంబందించిన కొంత ఓసీ ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలలోఉందన్నారు.ప్రస్తుతం మూసివేసిన ఓసీ ప్రాంతంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిరిందన్నారు.సంస్థ ఆస్తుల పరిరక్షణ కోసం పోలీసుశాఖసహకారం ఎప్పటికిఉండాలని కోరారు..అయన వెంట సేక్యుర్టీ అదికారి ఆంజిరెడ్డి,సాంబయ్య, కమ్యూనికేషన్ సెల్ ఇంచార్జి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దీపాలంకరణ పోటీలో పాల్గొన్న మహిళామణులు



ఇల్లందు,అర్బన్,డిసెంబర్20, ప్రబాతవార్త:

సింగరేణి దినోత్సవం సందర్భంగ సంస్థ పనిచేస్తున్న మహిళా కార్మికులకు,సేవా సమితి సభ్యులకు ట్రైన్సీస్‌కు, ఉద్యోగులకు,కార్మికుల కుటుంబ సభ్యులకుమంగళవారం నిర్వహించిన దీపాలకరణ పోటీలో పాల్గొని అలరించారు.ఈ పోటీలను సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మి అనంద్ అధ్వర్యలంలో నిర్వహించారు.ఈ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి డిసెంబర్ 23న జరిగే సింగరేణి డే సందర్భంగ బహుమతులు అందజేస్తున్నట్లు సింగరేణి అధికారలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్సన్ మేనేజర్ మోహన్‌రావు,ఏరియా సీనియర్ పర్సన్ మేనేజర్ సాయి స్వరూప్,సింగరేణి యుపీఎస్ ప్రధానోపాద్యాడు వెంకటేశ్వర్లు, సుధాకర్,శ్రీనివాస్ సేవా సమితి కోర్డినేటర్ సాంబయ్య,కార్యదర్శి విజయ,సులక్షణ,కిషోర్, సేవా మెంబర్లు,శిక్షకులు పాల్గొన్నారు.

## ఉత్తమ గృహాల పరిశీలన

ఇల్లందు,అర్బన్,డిసెంబర్20, ప్రబాతవార్త:

సింగరేణి డే ను పురస్కరించుకోని సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగ కార్మికులు నివాసం ఉంటున్న క్వాటర్స్‌లను అందగాఅలంకరించుకున్నవారి,పచ్చదనం,మొక్కలు పెంపకం చేపట్టిని వారిని ఎంపిక చేసే కార్యాక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ బుధవారం ఏరియాఎన్విరాల్‌మెంట్ అదికారి ధనూంజయ్‌రెడ్డితో పాటు నిర్వహక కమిటీ సభ్యులు రవికుమార్,శివకుమార్,,కృష్ణ తదితరులు సందర్శించి హరిత గృహలనుఎంపిక చేశారు.ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఈ నెల 23న నిర్వహించే సింగరేణి డే రోజున బహుమతులు ప్రధానం చేయనున్నారు.

## ఉపాధిహామి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

జాతీయ ఉపాధిహామీ పనులపై గ్రామాలు ప్రత్యేక దృష్టిపెట్టాలని డీపీవో కల్పన అన్నారు. మండలంలోని జల్లి గ్రామంలో బుధవారం సందర్శించారు. గ్రామంలో కొనసాగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల వారిగా అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. పనుల నిర్వాహణపై వారికి దిషానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ ఉపాధిహామీ లక్ష్యాన్ని చేరుకునేలా సిబ్బంది పనిచేయాల న్నారు. రోజువారి పనితీరు పురోగతిని ఆన్‌లైన్‌లో ఉంచాలన్నారు. పనుల నిర్వాహణ నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో ఏపిడి సాయిచరణ్, ఎంపిడివో భారతి, ఎంపివో శ్రీధర్‌రాజు, ఏపీవో అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మినీ క్రిస్టమస్ వేడుకలు



నల్లబెల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రం లోని బుధ వారం ఘనంగా మినీ క్రిస్టమస్ వేడుకలు అంగన్వాడీ సెంటర్లో జరిగాయి. అంగ న్వాడీ టీచర్ పరికి సువర్ణ ఆధ్వర్యంలో మినీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించగా ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం క్రీస్తుకు సంబంధించిన ప్రేమ సుగుణాలను చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ పులి చక్రపాణి, చిన్నారులు చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప భక్తుల పడిపూజ

చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో అయ్యప్ప భక్తులు బుధవారం పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప భక్తుడు గొడిశాల సురేందర్‌గౌడ్ ఇంట్లో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి పటం వద్ద భక్తులు, స్వాములంతా వివిధ అభిషేకాలతో పూజలు నిర్వహించి పలు అర్చన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో గురుస్వామి, గుగులోతు భద్రు, గోపాల్, మహేందర్, కృష్ణ, సురేందర్, భవాని తదితరులు ఉన్నారు.

## ఆధార్ సెంటర్‌లు పెంచాలి

### జనసేన మండల అధ్యక్షుడు రెహమాన్

దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



దమ్మపేట మండలంలోని జన సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆధార్ సెంటర్‌లను పెంచాలని దమ్మపేట మండలం జనసేనపార్టీ అ ధ్యక్షుడు ఎస్‌కె. రెహమాన్ అన్నారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఉదయం 6. గంటల నుండి ఆధార్ సెంటర్ వద్ద విపరీతమైన చలిలో సైతం చిన్న పిల్లల తల్లిదండ్రులు నానా అవస్థలు పడుతున్నారని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆధార్ సెంటర్‌లు పెంచాలని కోరారు. అలాగే ఈ విషయమై అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆధార్ సెంటర్‌లు పెంచే విధంగా కృషి చేయాలనికోరారు.

## ఘనంగా నాయుడు చెన్నారావు జయంతి



దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

తెలుగుదేశంపార్టీ మండల మాజీ అధ్యక్షుడు, కీ।శే।। నాయుడు చెన్నారావు జయంతి వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి. వలీపాషా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వలీపాషా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీ కోసం సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, గడ్డిపాటి బాబు, బోగి సత్యం, కణితి రామలక్ష్ముడు, సింగరాజు,నాయుడు సుబ్బారావు, తీర్థాల వేణు, దొడ్డా సుబ్బారావు, చిన్న సత్తి, ధర్మారావు, నాయుడు తారక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని, దీంతో మా ఉపాధి కోల్పోయామని మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు సుంఖు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం దమ్మపేట జయలక్ష్మీ టాకీస్ నుండి మండలపల్లి ఎక్స్ రోడ్డు వరకు సుమారు 50 ఆటలలో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించి ఎక్స్ రోడ్డు జంక్షన్ ధర్నా నిర్వహించారు. ఈ దర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకం పథకం వల్ల ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో మాధవన్న

నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులు బుధవారం వేములవాడ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించు కున్నారు. మాధవరెడ్డితో పాటు ఆయన భార్య శాలినిరెడ్డి, కుమారుడు అభియుక్త్‌రెడ్డి, కూతురు అన న్యరెడ్డిలు స్వామివారికి మొక్కులతో పాటు ఆలయార్చకుల ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కోడెను కట్టి మొక్కులు అప్పగించారు. ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా మాధవరెడ్డి తన మొక్కులను అప్పగించారు.




## యుడైస్ అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన



అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో యుడైస్ నివేదికలో పొందుపరచిన అంశాలపై కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి హరి, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. కాంప్లెక్స్ పరిధిలోని పాపిడిగూడెం, చిన్నంశెట్టిబజార్, ఉర్దూ, ప్రాథమిక పాఠశాల, నందమూరి నగర్, బిసి కాలనీ, ఎఎస్ఆర్ నగర్ పాఠశాలలను సందర్శించారు. ఈ క్రమంలో నివేదికలో ప్రధానోపాధ్యాయులు నింపిన వివరాలు వాస్తవ పరిస్థితులకు యధాతథంగా ఉన్నాయో లేవోనని పరిశీలించారు. అనంతరం కాంప్లెక్స్ హెచ్ఎం మాట్లాడుతూ యుడైస్ నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలలకు సౌకర్యాలను, నిధులను మంజూరు చేస్తుందని కావున నివేదికలో సరైన వివరాలు పొందు పర్చాలని యుడైస్ పట్ల అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు. కాంప్లెక్స్‌లోని అన్ని పాఠశాలలకు నివేదికలను రూపొందించాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి జిల్లాకు పంపిస్తామని తెలిపారు. కాగా జిల్లా పరిశీలకుల బృందాలు కూడా యుడైస్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలి



దమ్మపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

2024 మార్చి 3న మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభల సందర్భంగా ఖమ్మంలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ముద్దా భిక్షం కోరారు. బుధవారం మండలంలోని గొర్రెగుట్ట గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ విప్లవ ప్రజా స్వామిక, సోషలిస్టు రాజ్యం కావాలనే ఆశయంతో పనిచేస్తున్న పార్టీ అని అన్నారు. కార్మికుల, వ్యవసాయ కార్మికుల, రైతుల సమస్యలపై, భూమి



సమస్యలపై, నిరుద్యోగ సమస్యలపై, వ్యవసాయ కూలీల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేశంలో ఉన్నటువంటి మూడు విప్లవ పార్టీల ఐక్య మహాసభలు మూడు రోజుల పాటు ఖమ్మంలో జరుగుతాయని ఈ సభలకు వేలాదిగా తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు అమర్లపూడి రాము, గోకినేపల్లి ప్రభాకర్, నూపా భాస్కర్, తోడెం దుర్గమ్మ, తాటి సత్యం, కాక రమేష్, ముత్యాలరావు, సున్నం కృష్ణ, జయ, సున్నం లక్ష్మి, అరుణ, రాములమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# వరి రైతులకు కూలీల కొరత- యంత్రాల కోసం నిరీక్షణ

### ఆందోళన చెందుతున్న రైతులు

**కారేపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** ఆరుకాలం శ్రమటోడ్చి లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతి కి అందే సమయంలో అకాల వర్షాలతో పంట నష్టం జరుగుతున్న వరి కోతలు కొనసాగిద్దామనుకున్న రైతన్నలకు ఒకవైపు కూలీల కొరత మరోవైపు వరి కోత యంత్రాల కోసం నిరీక్షణ తో మండల రైతులు ఆందోళన చెందుతున్నారు ఇదే అదునుగా చూసుకుని వరి యంత్రం వాహనాల యజమానులు ఒకేసారి వరి కోతల రేటు పెంచడంతో రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారిన వైనం ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో మండలంలోని పలు ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో చెరువులు కుంటల కింద వరి సాగు చేశారు వరి పంట చేతికి వచ్చి నెలలు దాటుతున్న కనీసం 20 శాతం కోతలు కూడా జరగలేదు. ఒక వైపు కూలీల కొరతతో ఇబ్బందులు పడుతుండగా, మరో వైపు యంత్రాలు కూడా దొరకక నానా



అవస్థల పడుతున్నారు. కూలీల కొరత కారణంగా యంత్రాల యజమానులు కూడా రేట్లను పెంచేస్తున్నారు. రెండు మూడు రోజుల క్రితం వరి కోయడానికి యంత్రానికి గంటకు రూ.1800-2000 వరకు తీసుకునేవారు. ప్రస్తుతం వరి కోయడానికి గంటకు రూ.2500 నుంచి 3500 తీసుకుంటున్నారు. అటు కూలీలు దొరకక. ఇటు అకాల వర్షాల భయంతో తప్పని పరిస్థితిలో ధర పెంచినప్పటికీ యంత్రాల ద్వారా వరి కోతలు కోయిస్తున్నారు.దీంతో పంటలకు పెట్టిన పెట్టుబడులు రాక రైతులు అప్పుల బాధతో ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనులను పేద రైతుల వ్యవసాయ పనులకు ఉపయోగిస్తే ఎంతో మేలే జరుగుతుందని పలువురు చిన్న, సన్నకారు రైతులు కోరుతున్నారు.

# నూతన ఓటర్ల నమోదుపై బిఎల్‌వోలకు శిక్షణ

**కామేపల్లి, ప్రభాతవార్త :** కామేపల్లి మండల పరిధిలోని బిఎల్‌వోలకు తహశీల్దార్ చల్లూరి సుధాకర్ నూతన ఓటరు నమోదుపై బుధవారం శిక్షణ ఇచ్చారు. 18సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని ఈ నేపధ్యంలో ప్రతి ఒక్కరూ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి అర్హులైన వారిని చైతన్య పర్చాలని కోరారు.ధరఖాస్తు చేసుకున్న వారికి ఓటు హక్కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.బిఎల్‌వోలు విధి నిర్వహణలో సమర్ధవంతంగా పనిచేయాలని కోరారు.కామేపల్లి





రైతు వేదికలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో బిఎల్‌వోలకు ఫామ్ - 6,7,8లపై అవగాహన కల్పించి సామర్ద్యాలను పెంపొందించి ప్రత్యేక పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో బి.తారాదేవి, డిప్యూటీ తహశీల్దార్ ఎన్‌బి శంకర్, రెవిన్యూ ఇన్స్ పెక్టర్ సక్రు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, ఏఎస్ఓ బి.సైదులు, జూనియర్ సహాయకులు ఆనంద్, బిఎల్‌వోలు, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

**కామేపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ పిలుపు నిచ్చారు. కామేపల్లి మండలం కొత్త లింగాలలో జి.విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించిన సంఘ మండల శాఖ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఫిబ్రవరిలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలను విజయంతం చేయాలని అన్నారు.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అదే విధంగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే విడుదలచేయాలని, ఆగిపోయిన మూడు డి




ఏలను విడుదల చేయాలని అన్నారు.ఆగిపోయిన బదిలీలు ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు.కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు,ఏ హెచ్ ఎస్ పాఠశాల సమస్యలను, అందులో పని చేస్తున్న సిఆర్టీల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ పద్మ, జిల్లా కార్యదర్శి వి.శ్యాంసుందర్, మండల ప్రధాన కార్యదర్శి ముస్వర్, సభ్యులు ప్రభాకర్, సీతారాంరెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణారావు,మోహన్ రావు, కమల్, తులసి, విజయలక్ష్మీ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికే నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి

**కామేపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికే నామినేటేడ్ పోస్టులను కట్టబెట్టాలని కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావు బుధవారం కోరారు.ఎన్నికలలో పార్టీ అభ్యర్దుల గెలుపు కోసం పనిచేసిన వారికి నామినేటేడ్ పోస్టుల భర్తీ విషయంలో తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు.పార్టీని ప్రజలను అట్టిపెట్టుకొని ఎన్నికలలో గెలుపు కోసం రేయింబవళ్ళు సైనికుల్లా పనిచేసిన వారికి నామినేటేడ్ పోస్టుల కేటాయింపులో ఎంత మాత్రం అన్యాయం చేయవద్దని పార్టీ పెద్దలను ఆయన కోరారు.

## ఏసు బోధనలు మార్గదర్శకాలు

**కారేపలి, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు బోధనలు ముందు తరాల వారికి మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని ఏజీ సీఎం పాస్టర్ ఎం ఏలియా బుధవారం పేర్కొన్నారు. సింగరేణి మండలం గుట్ట కింద గుంపులో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆరాధనలో స్థానిక పాస్టర్ థామస్ అధ్యక్షతన సెమీ గ్రాండ్ క్రిస్టమస్ ఆరాధన నిర్వహించారు. ఈ ఆరాధనలో ఏజీ సీఎం పాస్టర్స్ జాన్ వెస్లీ సత్యపాల్ వైజాగ్ బెన్ని సైమాన్ పాల్గొనగా దైవోపదేశం చేసిన ఏజీ సీఎం వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎం ఏలీయా మాట్లాడుతూ... బాల్యం నుండి ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొన్న ఏసు క్రీస్తు సమాజంలో అణగదొక్కబడిన వారిని అక్కున చేర్చుకొన్నామన్నారు. సంఘ సంస్కర్తగా అప్పటి సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. రాజ్యాంగం వంటి యూదుల పాత నిబంధన ధర్మశాస్త్రాన్ని సులభ తరం చేసి కొత్త నిబంధనగా బోధించారన్నారు. యేసుక్రీస్తు ఆధ్యాత్మిక బోధనలు ముందు తరాలకు మార్గదర్శకాలుగా నిలిచాయన్నారు.




## సుబ్రహ్మణ్య స్వామి శాంతి కళ్యాణం



**కారేపల్లి,డిసెంబర్ 20, ప్రభాతవార్త :** కళ్యాణం కారేపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో మంగళ వారం దేవసేనసమేత శుభ్ర మణ్య స్వామి శాంతి కల్యాణ మహోత్స వాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో స్వామి వారి కల్యాణ ఘట్టంలో ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి మల్లి కార్జున శర్మ ఆధ్వర్యంలో ముందుగా స్వామి వారికీ జలాభిషేకం నిర్వహించి, అనంతరం పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## దోపిడిపై చైతన్యం చేయటమే కమ్యూనిస్టుల కర్తవ్యం



**కారేపల్లి,డిసెంబర్ 20, ప్రభాతవార్త :** సమాజంలో దోపిడికి గురవుతున్న ప్రజలను చైతన్యం చేసి దోపిడి నుండి విముక్తి చేయటమే కమ్యూనిస్టుల కర్తవ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు. బుధవారం కారేపల్లి మండలం మాణిక్యారం వడ్డెరగుంపులో ఇటీవల మృతి చెందిన సీపీఎం కార్యకర్త అమరుడు తమ్మిశెట్టి బిక్షం కుటుంబాన్ని సీపీఎం నాయకులు పరామర్శించారు. బిక్షం చిత్రపటానికి నివాళ్ల అర్పించిన భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు భాగమని కమ్యూనిస్టులు వాటిని వినియోగించుకోవటం ద్వారా ప్రజలను జాగృతులను చేయటంలో మంచి చెడ్డలను వివరించటం చేస్తాయన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యంతో పేదలకు మరిత న్యాయం చేసే అవకాశం కల్గుతుందన్నారు. అమరుడు తమ్మిశెట్టి బిక్షం నిఖార్సైన కార్యకర్త అని సీపీఎం ఇచ్చిన ప్రతి పోరాటంలో భాగస్వామి అయ్యేవాడన్నారు. తమ్మిశెట్టి బిక్షం అని నిత్యం పార్టీ అభివృద్ధికి పరితపించే వాడన్నారు. బిక్షం మృతి మాణిక్యారం ప్రాంతంలో పార్టీకి తీరని లోటన్నారు ఈ కార్యక్రమంలో సీపీఎం మండలం కార్యదర్శి కె.నరేంద్ర, నాయకులు మాలోత్ రాంకోటి, భూక్యా రమేష్,చల్లా మల్లమ్మ, వెంకన్న, భూక్యా కృష్ణకాంత్, తమ్మిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ శిబిరానికి కేయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంపిక



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :**

ఈనెల 23నుంచి జనవరి 1వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరుగు జాతీయ సాహస శిబిరంలో కేయూ జాతీయ సేవాపథకం వాలంటీర్‌లు యూనివర్శిటీ ఆర్ట్స్ కాలేజీ నుంచి టి.విఘ్నేష్, హన్మకొండ కిట్స్ కళాశ్శాల నుంచి ఎస్.సాయిరాం, ఎ.కావేరి, మణుగూరు టీటీడబ్ల్యుఆర్‌డీసీ నుంచి వి.జంపన్న, రంగశాయి పేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి బి.హరినివాస్, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల(కో ఎడ్యుకేషన్) నుంచి ఎస్.లక్ష్మీనారాయణ, విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నుంచి టి.అంజలిదేవి, ఎస్.శివాని, హన్మకొండ పింగళి మహిళా కళాశాలనుంచి డి.లక్ష్మీప్రసన్న, మంచిర్యాల వివేక వర్ధిని డిగ్రీ కాలేజీ నుంచి టి.స్రవంతి ఉన్నారని, వీరికి కాంటింజెంట్ లీడర్‌గా షరీన్ బేగం ఉంటారని విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అభినందించారు.

## సెలవులు రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన

**- వీసీ రిజిస్ట్రార్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్**



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :**

ఎస్ఎఫ్ఐ కే యూ కమిటీ ఆధ్వ ర్యం లో యూని వర్శిటీలో అర్ధాంతరంగా ప్రకటించిన సెలవులను రద్దేచేయాలని బుధవారం అడ్మినిస్ట్రేటీవ్ బిల్డింగ్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేయూ కార్యదర్శి హతిరాం పాల్గొని మాట్లాడుతూ కాకతీయ యూనివర్శిటీ వీసీ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాస్‌లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. యూనివర్శిటీలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సెమినార్ ఉన్నందున హాస్టల్ విద్యార్థులకు ఈనెల 23నుంచి సెలవులు ప్రకటిం చారని, హాస్టల్ గదులను సెమినార్‌కు వచ్చే అతిథులకు కేటాయించారని, దీనివల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు. వెంటనే సెలవులు రద్దుచేసి సెమినార్‌కు వచ్చే అతిథులకు ప్రత్యామ్నాయం ఆలోచించాలని కోరారు. విద్యార్థుల పట్ల వీసి, రిజిస్ట్రార్‌లు నిరంకుశంగా వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు. వెంటనే వీసీ, రిజిస్ట్రార్‌లను సస్పెండ్ చేయా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేయూ కమిటీ సహాయ కార్యదర్శి స్టాలిన్, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన ఒగ్గు శ్రీనివాసరెడ్డి, లక్ష్మీ శోభ దందపతుల కుమార్తె నిహారిక వివాహ వేడుకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బుధవారం హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,మాజీ ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, , సర్పంచ్ దేశిరెడ్డి రంగారెడ్డి, మండల ఎంపిటిసీల సంఘం అధ్యక్షుడు తుంబూరు కృష్ణారెడ్డి, జెడ్పిటిసీ కె. రామారావు, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు మల్లూరు అంకం రాజు, సొసైటీ అధ్యక్షుడు మందపాటి వెంకటరెడ్డి, యలమంచిలి ఉమా మహేశ్వరరావు, దామెర్ల రామారావు, పాకలపాటి శ్రీనివాసరావు తదితరులున్నారు

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి



**సత్తుపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణ మరియు మండల పరిధిలోని మధ్యాహ్న భోజన కార్మికులు గత కొంత కాలం నుండి ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమెను మధ్యాహ్న భోజన వర్కర్లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంతో పోలీస్తే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని పాత రేట్లతో తాము మండలంలో తాము వంటలు చేసి ఇబ్బందులు పడాల్సి వస్తుందని, మా ఇబ్బందులను నూతన ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని వారు కోరారు. గత మూడు నెలల కాలంలో కిరాణం సరుకులు, వంట గ్యాస్, కోడిగుడ్లు విపరీతంగా పెరిగాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, ముఖ్యమంత్రి అల్పాహార పథకానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే రాఘమయి దృష్టికి నిమ్మటూరి రామకృష్ణ ఆధ్వర్యంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు కె. బసవయ్య, టి. రామారావు, సిపిఐ మండల కార్యదర్శి టి. యోబు, రాఘవలు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మహదేవ లక్ష్మీ, కుంట వెంకమ్మ, ఎస్‌కె. రహిమున్నీషా, పూసి సీత, వెంకట లక్ష్మీ, కృష్ణవేణి, కనకదుర్గ, రాఘవమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ పాఠశాలల డివిజన్ ఉపాధ్యక్షుడిగా ఈశ్వర్

**పెనుబల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**



ప్రైవేట్ పాఠశాలల సత్తుపల్లి డివిజన్ ఉపాధ్యక్షుడిగా పాలగాని ఈశ్వర్ ఎన్నికయ్యారు. మదర్‌థెరిస్సా టెక్నో స్కూల్లో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల డివిజన్ సంఘ సమావేశంలో ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రైవేట్ పాఠశాలల సంఘ అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరరావు, ప్రైవేట్ పాఠశాలల సంఘ బాధ్యులకు ఈశ్వర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## లక్ష్య స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు



**పెనుబల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వియం. బంజర్‌లో గల లక్ష్య స్కూల్ నందు బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ పాలగాని ఈశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులపై ఫారెస్టు అధికారుల దాడుల ఆపాలి సిపిఐ నాయకులు దుండు

**సత్తుపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మారుమూల గ్రామంలో నివశివస్తున్న గిరిజనులు గత కొన్ని సంవత్సరాల పాటు పోడు కొట్టుకొని వ్యవసాయం చేస్తున్న గిరిజనులపై ఫారెస్టు అధికారులు అక్రమకేసులు పెట్టి దాడులు చేస్తున్నారని, ఈ దాడులను వెంటనే ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ హెచ్చరించారు. బుధవారం పత్రికలతో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని చెరుకుపల్లి, తుమ్మలనగర్ గ్రామాలలో గత 40 ఏళ్లగా సాగు చేసుకుంటున్న పోడు భూములను ఫారెస్టు అధికారులు అక్రమించి గిరిజనుల పట్ల అసభ్యంగా, అన్యాయంగా ప్రవర్తిస్తూ వారిపై దాడులు చే యడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని, ఫారెస్టు అధికారులు తమ పద్ధతిని మార్చుకొని గిరిజనుల పట్ల న్యాయబద్ధంగా వ్యవహరించాలని దండు అన్నారు. గిరిజనులు ఎన్నో ఏళ్లగా చేసుకుంటున్న పోడు భూములను వదిలేసే ప్రశక్తి లేదని, గిరిజనులపై దాడులు ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ని కుట్రలు చేసినా పోడు భూములు వదిలేదే లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాటి వీరభద్రం, తాటి కుమారి, రాజమ్మ, తాటి చిన్న వీర భద్రం, గడ్డం లక్ష్మీ, గడ్డం తిరుపతమ్మ, నరేష్, తాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాల ద్వారా పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలి

**- యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్‌ఓంకార్**

**ప్రభాతవార్త- బాలసముద్ర:**

దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థను నిర్వీర్యం చేసిన రాచరిక మనువాధ వ్యవస్థను తీసుకురావాలని బిజెపి తహతహలాడుతూ యావత్ ప్రజాస్వామిక స్వతంత్ర్య వ్యవస్థను దెబ్బకొట్టుతున్న తీరే పార్లమెంట్‌లో 141 మంది పార్లమెంటు సభ్యులు బహిష్కరణ అని పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను విధ్వంసం చేస్తున్న బిజెపిని దాని బలపరుస్తున్న పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్యూనిస్టు కోఆర్డినేటర్ కమిటీ(సిసిసి) జాతీయ కన్వీనర్ మద్దికాయల అశోక్‌ఓంకార్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 18 నుంచి 20 వరకు చెన్నైలో జరిగిన యంసిపిఐ(యు) ఆర్‌యంసిపిఐల కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ మూడు రోజుల కేంద్ర కమిటీ సమావేశంలో గంగాధరన్, ఈ జార్జ్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి 15 రాష్ట్రాల నుంచి 55 మంది కేంద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చేసిన నిర్ణయాలను అశోక్‌ఓంకార్ వివరిస్తూ రోజు రోజుకు దేశ రాజ్యాంగంను రద్దు చేసి దేశంలో మనువాద రాజ్యాంగంను తీసుకువచ్చి కార్పొరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపదను అప్పనంగా దోచి పెట్టుటకు నియంతృత్వ చట్టాలను రూపొందించి ప్రజాస్వామిక గొంతులను నిరార్ధక్షిణ్యంగా అణిచివేస్తున్న బిజెపి దాని వెనకాల ఉండి ఆడిస్తున్న ఆర్‌యస్‌యస్ భారత రాజ్యాంగను కాల్చడమే కాకుండా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన భూమి కోషించిన మహాత్మగాంధీని హత్యచేసిన నాదురాం గాడ్సేను పూజిస్తూ దేశ స్వాతంత్ర్యం ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేని శక్తులు ఈ రోజు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకంగా ప్రజల్లో మూడ విశ్వాసంను పాదు గొలపుతూ ఆశాస్త్రీయమైన చట్టాలు రూపొందిస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను ఎండగడుతూ గాంధీ వర్ధంతి అయిన జనవరి 30వ తేదిన పెద్ద ఎత్తున ప్రజాచైతన్య సభలు జరపాలన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తమ్మినేని



నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:
రాయగూడెం గ్రామంకు చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు దుగ్గి వెంకటేశ్వర్లు, నాగమణి దంపతుల కుమార్తె వివాహంను పురస్కరించుకుని బుధవారం నూతన వధూవరులు దుగ్గి ప్రవల్లిక, శివ లను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నూతన వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బండి రమేష్, గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, భూక్య కృష్ణ, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మి, శీలం అప్పారావు, ఎడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, సామాల మల్లిఖార్జునరావు, చింతలపాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మడత వెంకట్‌గౌడ్ జన్మదిన వేడుకలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్, భారాస జిల్లా నాయకులు మడత వెంకట్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. బుధవావరం మడత జన్మదిన వేడుకలను



పురస్కరించుకుని భారీకేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేయడంతో రక్తదాన శిబిరంలో అభిమానులు రక్తదానం చేశారు. ఇల్లెందు హరిహర క్షేత్రంలో అయ్యప్పలకు అన్నదానం కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ దిండిగాల రాజేందర్, తెబొగకాసం బ్రాంచి ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్ మడత అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడత వెంకట్‌గౌడ్ ఇల్లెందు ప్రజల సేవలో ఎప్పుడ ఉంటారని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకుపోయే గొప్ప మనస్తత్వం గల వ్యక్తి మడత వెంకట్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మడత అభిమానులు, భారాస నాయకులు పాల్గొన్నారు.



## పాలేరు డివిజన్ ప్రైవేట్ పాఠశాల అధ్యక్షులుగా పొదిల శివకృష్ణ

ముదిగొండ,డిసెంబర్ 20, ప్రభాతవార్త :



పాలేరు డివిజన్ ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులుగా పొదిల శివకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని కమలాపురం గ్రామంలోని సాయి మెరిట్ స్కూల్‌లో బుధవారం జరిగిన ప్రైవేట్ పాఠశాలల సంఘం కార్యదర్శి ఎన్నిక సందర్భంగా మండల కేంద్రమైన ముదిగొండకు చెందిన లిటిల్ ఇండియన్స్ స్కూల్ (ఆఫిల్ స్కూల్) కరస్పాండెంట్ పొదిల శివకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కార్యదర్శిగా బానోత్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొదిల శివకృష్ణ మాట్లాడుతూ.... తనపై నమ్మకంతో పాలేరు డివిజన్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆ పదవి నాకు మరింత బాధ్యతను పెంచిందని, నూతన కమిటీ సంఘం యొక్క అభ్యున్నతానికి పాటుపడతానని, ప్రైవేట్ పాఠశాల సమస్యలపై పోరాడి పాఠశాలల అభివృద్ధికి తోడ్పతానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షులు కాంతారావు, కార్యదర్శులు నాయుడు వెంకటేశ్వరరావు, కోశాధికారి వై నాసరయ్య, ఆ సంఘం జిల్లా బాధ్యులు మతిన్, శశిధర్‌రెడ్డి, కె నాగార్జున, పాలేరు డివిజన్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడాపోటీలు

### -బిజేపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ



నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:
గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ వెల్లడించారు. బుధవారం బోదులబండ గ్రామం నందు బిజెపి కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి దేశంలోని గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పిలుపు ఇవ్వడంతో నమో కబడ్డీ పేరిట బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు బోదులబండ గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. యువత క్రీడా పోటీలలో పాల్గొనడం వలన దేహధారుడ్యం పెంపొందించుకోవచ్చునని ఆయన చెప్పారు. చిన్న వయస్సు నుంచే పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి కలిగే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావ కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్‌రాథోడ్, కాసాని సీతారాములు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్, బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, మండల బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్ పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

పరకాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త
పరకాల పట్టణంలో అవోపా ఆధ్వర్యంలో గణితశాస్త్రవేత్త శ్రీ శ్రీని వాస రామా నుజన్ జయంతి పురస్క రించుకొని వేడుకలు ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ప్రధానో పాధ్యాయులు విద్యార్థులు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రములో ఎటువంటి శిక్షణ లేకపోయినను స్వయం కృషితో ఎన్నో పరిశోశనలు చేసి ప్రపంచ శాస్త్రవేత్తల ప్రశంసలను పొందినట్లు తెలిపారు. ఆయ ప్రతిపాదించిన ఎన్నో పరిశోధనలు ఎంతో విభిన్నంగా ఉండేవని అప్పటి వరకు ఎవరు పరిచయం చేయని నూతన అంశాలు గణితంలో ప్రవేశపెట్టడం ద్వారా భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. రామాను జన్ భారతదేశానికి చెందిన శాస్త్రవేత్త కావడం మనమందరికీ గర్వకారణం ఆయనని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు.




## రైతులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు చేపట్టండి



నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ వెల్లడించారు. బుధవారం అనాసాగరం గ్రామంలోని డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం కొనుగోలు తీరును ఆయన పరిశీలించారు. ధాన్యం నాణ్యత, తేమ శాతం విషయమై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎం శ్రీలత, సివిల్ సప్లయ్ ఆర్ఐ దార రవి, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎంపివో సి.శివ, అనాసాగరం గ్రామ పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ, అనాసాగరం డిసిఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ నాగరాజు, రైతులు కర్రి నర్సింహారావు, కొమ్ము రవి, మేళ్ళచెరువు ఇన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌కు గుర్రై పాడిగేదె మృతి

నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:



మంగాపురం చిన్నతండా గ్రామంకు చెందిన తేజావత్ అమర్యాజీ అనే రైతుకు చెందిన పాడిగేదె పైన బుధవారం 11కేవి విద్యుత్ వైరు తెగి మీద పడటంతో విద్యుత్‌షాక్‌కు గుర్రై మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ.30వేలు ఉంటుందని అంచనా. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం వలననే పాడిగేదె మృతి చెందిందని బాధిత రైతు ఆవేదన చెందాడు. ఈ విషయమై తగిన న్యాయం చేయాలని కోరుతూ బాధిత రైతు నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఖమ్మం అదనపు కలెక్టర్



ముదిగొండ,డిసెంబర్ 20, ప్రభాతవార్త :
మండలంలోని మేడేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులను ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మేడేపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ సామినేని రమేష్, ఎంపీవో సూర్యనారాయణ, మండల వ్యవసాయ అధికారిని ఎం రాధా, ఐకెపి ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ వహీదా, గ్రామ పంచాయితీ కార్యదర్శి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా సిద్ధం చేయండి

## అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశాలు



ఖమ్మం,డిసెంబర్ 20, ప్రభాతవార్త : రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీతో పాటు, ఎన్నికలు పకడ్బందీ నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలన్నారు. ఫోటో ఎలక్టోరల్ రోల్‌కు సంబంధించి పెండింగ్ ధరఖాస్తులు అన్ని పరిష్కరించాలని ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. జిల్లా ఎన్నికల ప్రణాళికతో పాటు, నియోజకవర్గ వారీగా, పార్లమెంట్ నియోజకవర్గ వారీగా ఎన్నికల ప్రణాళిక రూపొందించాలన్నారు. సెక్టార్ అధికారుల నియామకం చేపట్టి వల్నరబుల్ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ, వీడియో సర్వేలెన్స్, వీడియో వివింగ్ టీముల, అసిస్టెంట్ వ్యయ పరిశీలకుల ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ పార్టీలతో సమావేశమై రేట్ చార్ట్ సిద్ధం చేసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల ప్రతిపాదలను సమర్పించాలన్నారు. వీడియో కాన్ఫ రెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఎస్ఎస్ఆర్ ప్రక్రియ సమయంలోగా పూర్తి చేస్తామని సంబంధిత అన్ని ధరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరిస్తామని అన్నారు. ఏఎస్డి జాబితా ప్రకారం ఫారం- 7,8లను అప్డే చేయించాలన్నారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్‌లో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్‌సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డీవోలు జి గణేష్, అశోక్, చక్రవర్తి, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యుటేషన్ల రద్దును నిలుపుదల చేయండి



కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 20 – ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా నుంచి కొత్తగూడెం జిల్లా విభజించినప్పుడు కొత్తగూడెంలో కోర్టు సిబ్బంది కొరత కారణంగా, ఖమ్మం జిల్లా నుంచి డిప్యుటేషన్‌పై పంపిన 18 మంది సిబ్బంది యొక్క డిప్యుటేషన్లను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు ఈ నెల 14న జారీ చేసిన ఉత్తర్వులను నిలుపుదల చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌కుమార్ మక్కడ్, రావిలాల రామారావులు విజ్ఞప్తినత చేశారు. ఈ మేరకు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ ఈవీ వేణుగోపాల్‌ను బుధవారం ఉదయం హైకోర్టులోని ఆయన ఛాంబర్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు. బార్ అసోసియేషన్ తరపున శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. కొత్త సిబ్బంది నాయమకం జరిగే వరకు ఖమ్మం జిల్లా నుంచి డిప్యుటేషన్‌పై పని చేస్తున్న 18 మంది సిబ్బంది డిప్యుటేషన్ రదునద చేఉయరాదని కోరుతూ ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించిన జస్టిస్ సానుకూలంగా స్పందిస్తూ న్యాయవాదులకు, న్యాయమూర్తులు కక్షిదారులకు ఇబ్బంది ఏర్పడకుండా తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# కోవిడ్ కేసులతో అప్రమత్తంగా ఉండాలి

### - మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ



కొత్తగూడెం, డిసెంబర్ 20 – ప్రభాతవార్త: పెరుగుతున్న కోవిడ్ కేసులతో అప్రమత్తంగా ఉండాలని, సమిష్టి కృషితో మన రాష్ట్రంలో కరోనా వైరస్‌ను కట్టడి చేసుకున్నామని , అదే స్ఫూర్తితో మళ్లీ పెరుగుతున్న కేసులను నియంత్రిద్దామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. దేశంలో మంగళవారం ఒక్కరోజే 142 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయని, క్రియాశీల కేసుల సంఖ్య 1970కి పెరిగిందని, కరోనా కారణంగా కేరళ, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో మరణాలు సైతం నమోదవుతున్నాయని, పెరుగుతున్న కోవిడ్ కేసుల పట్ల ఆందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైరస్ సోకిన వారికి చిన్న చిన్న లక్షణాలతో బయటపడుతున్నారని, కొందరు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నారని, వృద్ధులు, హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధి లేదా క్యాన్సర్ లాంటి వైద్య పరిస్థితులు ఉన్న వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో వైజ్ఞానిక ప్రపంచం

### -ఇన్స్‌పైర్‌ను ప్రారంభించిన డిఈవో సోమశేఖర శర్మ
### -విద్యార్థులను విజ్ఞాన పరంగా నిత్యం ప్రేరణ చేయాలి
### -డీఈవో సోమశేఖర శర్మ
### -అణువు నుంచి అంతరిక్షం దాకా 200కు పైగా నమూనాల ప్రదర్శన
### -ఇన్స్‌పైర్‌ను పర్యవేక్షించిన కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, డైరెక్టర్ సుకన్య



ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త : స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం ఇన్స్ ఫైర్ ఎక్స్‌పోలో ప్రపంచం ఆవిష్కృతమైంది. అణువు నుంచి అంతరిక్షం దాకా విద్యార్థుల సృజనాత్మకతకు దర్పణం పడుతూ 200కు పైగా సైన్స్ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ఇన్స్‌ఫైర్ ఎక్స్‌పోను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్‌శర్మ ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీఈఓ సోమశేఖర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులను విజ్ఞాన పరంగా నిత్యం ప్రేరణ కల్పించాలని కోరారు. పాఠశాలలో చదివిన అంశాలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసినట్లు అవుతుందన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులను విజ్ఞాన పోటీ ప్రపంచంలో ముందుండేలా తీర్చిదిద్దాలని కోరారు. ఈ ఇన్స్‌ఫైర్‌లో చిన్నారులు వివిధ అంశాలపై ప్రదర్శించిన నమూనాలు వారి ప్రతిభకు దర్పణం పడుతున్నాయన్నారు. స్మార్ట్‌కిడ్జ్ చిన్నారులు సైన్స్ నమూనాల గురించి అనర్గళంగా ఆంగ్లంలో వివరించడం పాఠశాల ఉత్తమ విద్యా విధానాన్ని తెలియజేస్తుందని వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఇన్స్‌ఫైర్ సైన్స్ ఎక్స్‌పోను నిర్వహిస్తూ విద్యార్థుల సృజనను వెలికితీస్తున్నామని తెలిపారు. చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక, ఒలంపియాడ్‌లు, సైన్స్ ఎక్స్‌పో, స్కూల్‌డేలు, పిన్నికల నిర్వహణ, పర్వదినాలు, మహనీయుల ఉత్సవాలు నిర్వహించడం తదితర విభాగాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నరుకుల శ్రీనివాస్, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ ఇన్స్‌ఫైర్‌లో గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయలాజికల్ సైన్స్,



అంతరిక్షయానం తదితర విభాగాలలో200కు పైగా ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. స్మార్ట్ విలేజ్, గగన్‌యానం, సోలార్ ఎనర్జీ, నీటి పారుదల వ్యవస్థ, కాలుష్య నివారణ, బయోసైన్స్, మానవ శరీరం, గుండె చప్పుడు, జీర్ణ వ్యవస్థ, ట్రాఫిక్ రైన్ వాటర్ హార్వెస్టింగ్, ట్రాఫిక్ సాటిలైట్ కమ్యూనికేషన్, వ్యవసాయ పరికరాలు, మార్కెటింగ్ వ్యవస్థ, ఫుడ్ జోన్ కోర్టు తదితర ఎగ్జిబిట్స్ ప్రత్యేకతను సంతరించుకున్నాయి.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
మధిర
మధిర టౌన్
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364